


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 3 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 100

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుల సప్తమి ఉ.10.30, స్వాతి రా.1.59 వ్యర్జం ఉ.8.00 నుంచి రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు

# సి.బి.ఐ అంటే రేవంత్‌కు భయమెందుకో?

● మాట తప్పిన ముఖ్యమంత్రి ● కాళేశ్వరంపై కప్పదాటు వైఖరి ● అప్పడేమో కేంద్ర ఏజెన్సీల దర్యాప్తు కోసం డిమాండ్ ● గద్దెనెక్కగానే నిపుణుల కమిటీ పేరుతో నిర్లిప్తత ● సీఎం తీరుపై నేతల చిటపట ● పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం తప్పదేమోనన్న బెంగ ● మాట మార్చడంలో మతలబులెన్నో! ● సి.బి.ఐ విచారణ కోరి చిత్తశుద్ధిని చాటుకోవాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ● కాళేశ్వరంపై సీఎం వర్సెస్ మంత్రి ● ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న వ్యవస్థలను తప్పించాలని ఇప్పటికే డిమాండ్ చేసిన మహమ్మద్ అలీ షబ్బీర్ ● అవినీతిపై వెనక్కి తగ్గేది లేదంటున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ● సి.బి.ఐ వైఖరి సుస్పష్టం-స్పందించని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● ఇప్పటికే కాగ్‌కు వైఎస్ షర్మిల ఫిర్యాదు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం, కొత్త ప్రభుత్వ ఏర్పాటు అనంతరం సైతం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. కాళేశ్వరంలో వేలకోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ, ప్రత్యేకించి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలుగెత్తి చాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ప్రాజెక్టులో అవినీతి అంతు చూస్తామని బీరాలు పలికారు. అధికార పగ్గాలు చేపట్టి వంద రోజులు కావస్తున్నప్పటికీ దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ ఏజెన్సీలలో ఒకటైన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు ఎందుకు జంకుతున్నారో తెలంగాణ ప్రజానీకానికి సస్పెన్స్‌గా మారింది. పదవిలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎందుకు చల్లబడ్డారనే ప్రచారం సర్వత్రా వినవస్తోంది.




3లో



## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

● 73 వేల మార్క్‌ను అధిగమించిన సెన్సెక్స్ ● ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపిన కేంద్ర మధ్యంతర బడ్జెట్ ● 440 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్ ● 156 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

వివరాలు-5లో

## భారత్-అమెరికా మిత్రత్వం

● అత్యంత ఫలవంతం ● 4 బిలియన్ డాలర్ల విలువైన సాయుధ డ్రోన్ల విక్రయానికి అంగీకారం ● హెల్‌ఫైర్ క్షిపణులు, ఇతర నిఘా పరికరాలు అందే అవకాశం

వివరాలు-6లో




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## డ్రగ్స్‌లోనే ఏపీ అభివృద్ధి

● హైదరాబాద్‌లో యాంటీ డ్రగ్ ఆపరేషన్ ● ఇద్దరు ఏపీ పోలీసుల అరెస్ట్ ● 22 కిలోల గంజాయి స్వాధీనం ● రాష్ట్రానికి తలవంపులు తెచ్చే ఘటన అంటూ చంద్రబాబు విమర్శలు ● జగన్ రెడ్డి నుంచి స్ఫూర్తి పొంది ఉంటారని బుద్ధా వెంకన్న వ్యంగ్యం

హైదరాబాదులో ఇద్దరు ఏపీ పోలీసులు డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. దురదృష్టవశాత్తు గత నాలుగున్నరేళ్లుగా ఏపీ పేరు అభివృద్ధిలో కంటే డ్రగ్స్ విషయంలోనే ఎక్కువగా వినిపిస్తోందని పేర్కొన్నారు. తాజాగా కాకినాడకు చెందిన ఇద్దరు పోలీసులు హైదరాబాదులో అరెస్ట్ కావడం తీవ్ర ఆందోళనకర అంశమని, రాష్ట్రానికి తలవంపులు తెచ్చే ఘటన అని విమర్శించారు.



2లో

## నిరుద్యోగులారా ఆందోళన వద్దు



● టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే డిఎస్సీ వేసి టీచర్ పోస్టుల ఖాళీలన్నీ భర్తీ చేస్తాం ● నిరుద్యోగులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ

## విభజన చట్ట హామీలను నెరవేర్చరా?

● రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది ● సీఎం జగన్ బీజేపీకి గులాంగిరి చేస్తున్నారు ● ప్రత్యేక హోదాపై వైసీపీ ఎంపీలు ఎందుకు పోరాటం చేయడం లేదు? : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష



2లో

## అంతా ఇంతే!




చాలా మందిని చూశారు కానీ వాళ్లలో సీఎం అయ్యింది ఈయనే సార్

## తెలంగాణలో జార్ఖండ్ ఎమ్మెల్యేల క్యాంప్

● రాంచి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కాంగ్రెస్, జెఎంఎం ఎమ్మెల్యేలు ● రాష్ట్ర కాంగ్రెస్ కనుసన్నల్లో జార్ఖండ్ శాసనసభ్యులు ● పది రోజులపాటు శామీర్‌పేట రిసార్ట్‌లో మకాం ● బాధ్యత తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



6లో

గత కొద్ది రోజులుగా జార్ఖండ్లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడినట్టే కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు.

## బిఆర్ఎస్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి




6లో

● తూతూ మంత్రమైన విచారణ లోపాయికారి ఒప్పందం అవుతుంది ● టిఆర్ఎస్ కాంగ్రెస్ గతంలో కలిసి పనిచేశాయి ● అన్ని వర్గాల ప్రజలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు ● బిజెపి రాష్ట్ర దైరిని ఆవిష్కరించిన కిషన్ రెడ్డి ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

## వైఎస్సార్‌సీపీ ఆరో జాబితా విడుదల

● నాలుగు పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల మార్పు ● మార్కాపురం ఎమ్మెల్యే అన్నారాంబాబుతో సహా మరికొందరికి చోటు ● వై నాట్ 175 నినాదంతో వెళ్తున్న వైసిపి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార వైఎస్సార్‌సీపీ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. పలు అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను మారుస్తోంది.



2లో



## ఖుర్ధా రోడ్-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఒడిషాలోని ఖుర్ధా రోడ్ నుంచి విజయనగరం మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. ఖుర్ధా రోడ్ నుంచి విజయనగరం వరకు 363 కిలో మీటర్ల దూరం మూడవ రైల్వే లైన్ నిర్మాణంతో పాటు భద్రక్-విజయనగరం సెక్షన్‌లో నెర్గుడి - బరంగ్ మధ్య 22 కిలో మీటర్ల మేర మూడో రైల్వే లైన్‌ను 4962 కోట్ల రూపాయల వ్యవయంతో నిర్మించే ప్రతిపాదనలకు గత ఏడాది ఆగస్టులోనే ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. ప్రధానమంత్రి గతి శక్తి పథకం కింద పైన పేర్కొన్న రెండు సెక్షన్లలో మూడవ రైల్వే నిర్మాణ ప్రాజెక్ట్ ఎప్పటిలోగా పూర్తవుతుందో ఇప్పుడే చెప్పలేమని మంత్రి వివరించారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడం అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలి. రైల్వే లైన్ నిర్మాణం తలపెట్టే భూమి స్వరూప స్వభావాలపై అధ్యయనం జరగాలి. ప్రాజెక్ట్ సైట్‌లో శాంతి భద్రతలను పటిష్టం చేయాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏడాది కాలంలో ఎన్ని నెలలపాటు ప్రాజెక్ట్ పనులు నిర్విరామంగా కొనసాగుతాయే వంటి పలు అంశాల ఆధారంగా మాత్రమే ప్రాజెక్ట్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుందో ఒక అంచనాకు రాగలమని రైల్వే మంత్రి తన జవాబులో వివరించారు.

# విభజన చట్ట హామీలను నెరవేర్చరా




- రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది ● సీఎం జగన్ బీజేపీకి గులాంగిరి చేస్తున్నారు
- ప్రత్యేక హోదాపై వైసీపీ ఎంపీలు ఎందుకు పోరాటం చేయడం లేదు? : వైఎస్ షర్మిల
- ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో లో దీక్ష చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడారు. ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తామన్నారు. తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ మాట చెప్పారు. విభజన చట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదని ప్రశ్నించారు. దుగరాజపట్నం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని ప్రధాని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ, ఏపీ ప్రజల తరవున నేను అడుగుతున్నా. ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవో మాయమాటలు చెప్పి వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరో సారి ఏపీ ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారని షర్మిల విమర్శించారు. ఏపీలో బీజేపీ ఒక్క ఎంపీ, ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదు. అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. సీఎం జగన్ బీజేపీకి గులాంగిరి చేస్తున్నారు. ఏపీ ప్రజలను మోడీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు. కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు మీరు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదు. అయినప్పటికీ వైసీపీ ఎంపీలు ఏమీ చేయలేకపోతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయినా సరే అన్ని అంశాల్లో బీజేపీ కే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

# డ్రగ్స్‌లోనే ఏపీ అభివృద్ధి



- హైదరాబాద్‌లో యాంటీ డ్రగ్ ఆపరేషన్ ● ఇద్దరు ఏపీ పోలీసుల అరెస్ట్ ● 22 కిలోల గంజాయి స్వాధీనం ● రాష్ట్రానికి తలవంపులు తెచ్చే ఘటన అంటూ చంద్రబాబు విమర్శలు
- జగన్ రెడ్డి నుంచి స్ఫూర్తి పొంది ఉంటారని బుద్ధా వెంకన్న వ్యంగ్యం

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : హైదరాబాదులో ఇద్దరు ఏపీ పోలీసులు డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. దురదృష్టవశాత్తు గత నాలుగున్నరేళ్లుగా ఏపీ పేరు అభివృద్ధిలో కంటే డ్రగ్స్ విషయంలోనే ఎక్కువగా వినిపిస్తోందని పేర్కొన్నారు. తాజాగా కాకినాడకు చెందిన ఇద్దరు పోలీసులు హైదరాబాదులో అరెస్ట్ కావడం తీవ్ర ఆందోళనకర అంశమని, రాష్ట్రానికి తలవంపులు తెచ్చే ఘటన అని విమర్శించారు. ఈ విచారకరమైన ఘటన వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, వైసీపీ ప్రభుత్వం ఒక కీలకమైన ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఈ రాకెట్ వెనుక ఉన్న సూత్రధారి ఎవరు... ఎవరెవరు నేతలు ఇందులో ఉన్నారు? అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

**దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే!: బుద్ధా వెంకన్న**

హైదరాబాదులో నిర్వహించిన యాంటీ డ్రగ్ ఆపరేషన్ లో ఇద్దరు ఏపీ పోలీసులు పట్టుబడడంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బుద్ధా వెంకన్న కూడా స్పందించారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలో తేలాల్సిందేనని విమర్శించారు. హైదరాబాదులోని బాచుపల్లిలో 22 కేజీల గంజాయిని తీసుకెళుతున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఆరా తీస్తే కాకినాడలో పనిచేస్తున్న ఒక హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ సిక్ లీవు పెట్టి మరీ ఈ దందాను నడిపిస్తున్నారని తేలింది. జగన్ రెడ్డి నుంచి స్ఫూర్తి పొంది ఉంటారు అంటూ బుద్ధా వెంకన్న వ్యంగ్యం ప్రదర్శించారు.

# నిరుద్యోగులారా జగన్ మోసంపై ఆందోళన వద్దు

- టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే డిఎస్సీ వేసి టీచర్ పోస్టుల ఖాళీలన్నీ భర్తీ చేస్తాం ● నిరుద్యోగులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్ మోసంతో నిండా మునిగిన నిరుద్యోగులారా ఆందోళన వద్దు, అధైర్యపడొద్దు. త్వరలో టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తుంది. ఖాళీ టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేస్తుంది. 2019 ఎన్నికలకి ముందు అధికారంలోకి రాగానే 23వేల ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ తీస్తానని జగన్ హామీ ఇచ్చాడు. నమ్మి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఐదేళ్లపాటు మరిచిపోయాడు జగన్. దిగిపోయే ముందు 6వేల పోస్టుల భర్తీకి డీఎస్సీ వేస్తున్నామంటూ జగన్ మరోసారి చేస్తున్న మోసాన్ని గుర్తించండి. 2013లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని మళ్లీ తేవడం జగన్ నాటకంలో భాగమే. 2019 ఎన్నికల ముందు డిఎస్సీ హామీ ఇచ్చాడు, 2024 ఎన్నికలొస్తున్నప్పుడు ఆ హామీని అమలు చేస్తానంటున్న జగన్ మాయమాటలు నమ్మొద్దు నిరుద్యోగులారా అని నిరుద్యోగులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయన్న జగన్, ఎన్నికల తరువాత 18 వేల ఖాళీలే అని మాట మార్చాడు. మంత్రి బొత్స ఖాళీగా ఉన్న 8,366 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. చివరికి 6 వేల పోస్టులకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఎలక్షన్ డ్రామా మొదలుపెట్టారు. ఏపీలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్రం వెల్లడించింది. ఐదేళ్లకి ముందు 23 వేలు పోస్టులుంటే, జగన్ పాలనలో ఒక్క పోస్టూ భర్తీచేయలేదు, ఈ కాలంలో రిటైరయిన పోస్టులు కలిపితే రెండింతలు కావాలి. అయితే జగన్ మాయతో వేల టీచర్ పోస్టులు గల్లంతయ్యాయి. దీనిపై నిరుద్యోగ యువతకు జగన్ సర్కారు సమాధానం చెప్పాలి. బీఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడు డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే, ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కనీసం పరీక్ష నిర్వహణ కూడా సాధ్యం కాదు. ఇటువంటి పరిస్థితుల్లో డిఎస్సీ నోటిఫికేషన్ అంటే మరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్రే. ఎన్టీఆర్, చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వాలు ఇప్పటివరకూ 1,70,000 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత దక్కించుకున్నాయి. ఇదే అనుభవంతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం.

కొత్త పోస్టులు భర్తీ చేయకపోగా, ఉన్న పోస్టులు ఎత్తేసేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన 117 జీవో వల్ల 65 వేల పోస్టులు రద్దయిపోయాయి. వేల టీచరు పోస్టుల్ని మాయం చేసిన జగన్ నాటకం జీవో 117 ఎత్తేస్తాం. 2013లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని అమలు చేస్తూ జగన్ చేస్తోన్న అన్యాయాన్ని సరిదిద్దుతాం. అప్రెంటిషిప్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తాం. 2014, 2019లో రెండు మెగా డిఎస్సీల ద్వారా 16,790 నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు మళ్లీ వస్తున్నారు. జగన్ మోసంతో నిరాశ చెందకుండా డిస్సీకి ఇప్పటి నుంచే సిద్ధం కావాలని కోరారు.

# ధరణి ద్వారా కోల్పోయిన భూములను గోండులకు అప్పగిస్తాం

- గిరిజనులకు నీటి వనరులు అందుబాటులోకి తెస్తామన్న మల్లు భట్టి
- రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వ్యాఖ్య
- గత ప్రభుత్వ పెద్దలు తెలంగాణలోని వనరులను దోపిడీ చేశారని ఆరోపణ



ధరణి ద్వారా భూములు కోల్పోయిన గోండు గిరిజనులకు ఆ భూమిని తిరిగి అప్పగిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరిసర ప్రాంతాల్లోని నీటి వనరులను పేద గోండు ప్రజలకు అందిస్తామన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్ల పాటు కొద్దిమంది చేతుల్లో బందీ అయిందన్నారు. ఈ పదేళ్లపాటు ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు లేకుండా పోయాయని వ్యాఖ్యానించారు. తెలంగాణలోని వనరులను దోపిడీ చేశారని ఆరోపించారు. తెలంగాణ దోపిడీకు గురవుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించిందన్నారు. అందుకే తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు... ఇదే ఇంద్రవల్లి నుంచి మీ కష్టాలు తీరుస్తామని శంఖారావం పూరించామన్నారు. ఇక్కడి నుంచి ప్రారంభమైన పోరాట యాత్ర... అంతిమంగా తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావడానికి దోహదపడిందన్నారు.

ప్రజాప్రభుత్వం ఏర్పడటంతో ఇచ్చిన మాట మరిచిపోకుండా... ఇంద్రవెల్లి వద్దకు వచ్చి ఇక్కడి నాగోబా దేవాలయం నుంచి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఆదివాసీల అమరుల స్థూపం వద్ద ఏ హామీ ఇచ్చామో... ఆ మాటను నిలబెట్టుకోవడానికి అదే స్థూపం వద్దకు వచ్చి మాట ఇచ్చి వెళ్తున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే అవార్డులకు గద్దరన్న పేరు పెట్టాలని తాము నిర్ణయించామన్నారు. స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు.

## నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునీత తనకు ప్రాణహాని ఉందని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను చంపుతామంటూ ఫేస్ బుక్ వేదికగా బెదిరిస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. లేపేస్తాం అనే విధంగా పోస్టులు పెడుతున్నారని తెలిపారు. తనపై బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ, సునీత తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల ఆధారంగా ఫిర్యాదు చేశారని చెప్పారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నెల్లూరు కస్తూరి గార్డెన్స్‌లో ప్రారంభమైన 'నిజం గెలవాలి' యాత్ర



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి' యాత్ర చేపట్టారు. ఈ ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం కస్తూరి గార్డెన్స్ నుంచి 'నిజం గెలవాలి' యాత్రను కొనసాగించారు. తన పర్యటనలో భాగంగా పలువురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. తొలుత ఆత్మకూరు నియోజకవర్గం అల్లిపురం గ్రామంలో కార్యకర్త కముజుల ఆంజనేయరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అరెస్ట్ అనంతరం మరణించిన వారిలో ఆంజనేయరెడ్డి ఒకరు. 'నిజం గెలవాలి' యాత్ర సందర్భంగా ఆంజనేయరెడ్డి చిత్రపటానికి నారా భువనేశ్వరి నివాళులు అర్పించారు. భువనేశ్వరిని చూసి ఆంజనేయరెడ్డి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. భువనేశ్వరి ఈ సందర్భంగా ఆంజనేయరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి రూ.3 లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం, వెంకటగిరి నియోజకవర్గం కలువాయి గ్రామంలో కార్యకర్త బొలిగర్ల చెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించారు. చెన్నయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. చెన్నయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. భువనేశ్వరి రాకతో చెన్నయ్య కుటుంబ సభ్యులు భావోద్వేగాలకు లోనయ్యారు. వారిని భువనేశ్వరి ఓదార్చి ధైర్యం చెప్పారు. పెద్ద దిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చెన్నయ్య కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. నేటితో నారా భువనేశ్వరి ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు జిల్లాల 'నిజం గెలవాలి' పర్యటన ముగియనుంది. ఈ సాయంత్రం ఆమె రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాదుకు తిరిగి వెళ్లనున్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆరో జాబితా విడుదల

- నాలుగు పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల మార్పు
- వై నాట్ 175 నినాదంతో వెళ్తున్న వైసిపి



గుంటూరు : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార వైఎస్సార్ సీపీ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. పలు అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను మారుస్తోంది. తాజాగా పార్టీ అధిష్టానం శుక్రవారం సాయంత్రం ఆరో జాబితాను విడుదల చేసింది. నాలుగు పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను మార్చింది వైఎస్సార్‌సీపీ అధిష్టానం. మేరుగ నాగార్జున, సజ్జల రామకృష్ణారెడ్డి ఈ జాబితాను ప్రకటించారు. రాజమండ్ర(ఎంపీ) డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గుంటూరు ఎంపీగా ఉమ్మారెడ్డి వెంకట రమణ, నర్సాపురం ఎంపీ గూడురి ఉమాబాల(అడ్వొకేట్), , చిత్తూరు ఎంపీ(ఎస్సీ) ఎన్ రెడ్డప్ప.. మైలవరం ఎమ్మెల్యే సర్నాల తిరుపతిరావు యాదవ్, మార్కాపురం ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే కే నాగార్జున రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే ఎండీ ఖలీల్(డిప్యూటీ మేయర్‌గా ఉన్నారు), జీడీ నెల్లూరు కే నారాయణస్వామి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బుట్టా రేణుకగా నియమించారు. ఇప్పటివరకు ఐదు జాబితాల వారీగా.. 61 మంది ఎమ్మెల్యే నియోజకవర్గాలకు, 14 పార్లమెంట్ స్థానాలకు ఇన్‌ఛార్జిలను మార్చేసింది. వై నాట్ 175 నినాదంతో.. ప్రజలకు జరిగిన మంచిని, అందిన సంక్షేమాన్ని.. రాష్ట్రానికి జరిగిన అభివృద్ధిని చూపిస్తూ ఎన్నికలకు సిద్ధం అవుతోంది వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.

## హస్తకళల అభివృద్ధి కోసం ఏపీకి 3911 కోట్లు


న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జాతీయ హస్తకళల అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం కింద గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.3911.25 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ పేర్కొన్నారు. రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ 2018-19 నుండి 2023-24 వరకు నేషనల్ హాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎన్‌హెచ్‌డిపి), సిహెచ్‌డిసి పథకాల కింద విడుదల చేసిన మొత్తం నిధుల్లో రూ.2439.8 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్‌హెచ్‌డిపి కింద ఐదేళ్లలో రూ.3378.99 కోట్లు విడుదల చేయగా రూ.1907.54 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే కాంప్రహెన్సివ్ హ్యాండిక్రాఫ్ట్ క్లస్టర్ డెవలప్మెంట్ స్కీం కింద ఐదేళ్లలో రూ.532.26 కోట్లు నిధులు మంజూరు చేసి విడుదల చేయగా మొత్తం నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. హస్తకళల అభివృద్ధి కోసం ఎన్‌హెచ్‌డిపి, సిహెచ్‌డిసి పథకాలను వేర్వేరు ఉద్దేశాలతో రూపొందించినట్లు మంత్రి తెలిపారు. హస్తకళాకారులు పదివేల మందికి మించి ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి గొలుసు అభివృద్ధి చేయడం సిహెచ్‌సిడి పథకం ఉద్దేశమైతే, హస్తకళాకారులకు వ్యక్తిగతంగా అలాగే 1000 మందికి మించని చిన్న క్లస్టర్లకు మార్కెటింగ్ ప్లాట్ ఫాంలు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పించడం, నైపుణ్యాలను పెంపొందించడం ఎన్ హెచ్ డీపీ ఉద్దేశ్యమని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం, కొత్త ప్రభుత్వ ఏర్పాటు అనంతరం సైతం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. కాళేశ్వరంలో వేలకోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ, ప్రత్యేకించి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలుగెత్తి చాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ప్రాజెక్టులో అవినీతి అంతు చూస్తామని బీరాలు పలికారు. అధికార పగ్గాలు చేపట్టి వంద రోజులు కావస్తున్నప్పటికీ దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ ఏజెన్సీలలో ఒకటైన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు ఎందుకు జంకుతున్నారో తెలంగాణ ప్రజానీకానికి సస్పెన్స్ గా మారింది. పదవిలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎందుకు చల్లబడ్డారనే ప్రచారం సర్వత్రా వినవస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ ప్రభుత్వ డొల్లతనాన్ని ఎండగట్టామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొప్పలు చెప్పుకుంది. కాళేశ్వరం ఎపిసోడ్ లో టిపిసిసి అధ్యక్షుడిగా అప్పట్లో ఉన్న రేవంత్ రెడ్డి వైపే, తాజాగా ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న నేపథ్యంలో తెలంగాణ సమాజం చూస్తోంది. కాళేశ్వరం పై విచారణకు సిద్ధంగా ఉన్నామని సిబిఐ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం ద్వారా కుండబద్దలు కొట్టింది. కాగ్ సైతం కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కన్నెర్ర చేసినట్టు తెలుస్తోంది. పాలక పక్షానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ఎన్నికలకు ముందు కాళేశ్వరం పై చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నారు. సి.బి.ఐ విచారణకు వెనుకంజ వేయడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే మేడిగడ్డ అవకతవకలపైపై కాంగ్రెస్ నేత గోపిశెట్టి నిరంజన్ ఢిల్లీ హైకోర్టులో మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో వేసిన కేసు శుక్రవారం చీఫ్ జస్టిస్ బెంచ్ ముందు విచారణకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



# సిబిఐ అంటే రేవంత్‌కు భయమెందుకో?

- మాట తప్పిన ముఖ్యమంత్రి
- కాళేశ్వరంపై కప్పదాటు వైఖరి?
- అప్పుడేమో కేంద్ర ఏజెన్సీల దర్యాప్తు కోసం డిమాండ్
- గద్దెనెక్కగానే నిపుణుల కమిటీ పేరుతో నిర్లిప్తత
- సీఎం తీరుపై నేతల చిటపట
- పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం తప్పదేమోనని పాలక పక్షంలో బెంగ
- మాట మార్చడంలో మతలబులెన్నో?
- సిబిఐ విచారణ కోరి చిత్తశుద్ధిని చాటుకోవాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కాళేశ్వరంపై సీఎం వర్సెస్ మంత్రి?
- ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న వ్యవస్థలను నిషేధించాలని మహ్మద్ అలీ షబ్బీర్ డిమాండ్
- అవినీతిపై వెనక్కి తగ్గేది లేదంటున్న ఉత్తంకుమార్ రెడ్డి
- కోర్టు ఆదేశించినా, తెలంగాణ ప్రభుత్వం కోరినా విచారణకు సిబిఐ రెడీ
- కౌంటర్ అఫిడవిట్ ద్వారా హైకోర్టులో సంచలనం
- సిబిఐ వైఖరి సుస్పష్టం- స్పందించని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇప్పటికే కాగ్ వైఎస్ షర్మిల ఫిర్యాదు
- కాగ్ నివేదికను బహిర్గతం చేయని తెలంగాణ కాంగ్రెస్ సర్కారు



అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రాచుర్యం పొందిన తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టు మలుపులు తిరుగుతోంది. అనుహ్యమైన రీతిలోరాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు అత్యంత చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం ప్రతిపక్షాలకు ప్రధానమైన అస్త్రంగా మారింది. రాజకీయ దుమారం రేపిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎన్నికల అనంతరం కూడా పెను రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. సంచలనమైన రీతిలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం ప్రాజెక్టు పై రాజకీయ దాడిని కొనసాగిస్తూ వస్తున్నది. ముఖ్యమంత్రిగా నియమితులైన అనంతరం రేవంత్ రెడ్డిలో మార్పు కనిపిస్తోందని , కాళేశ్వరం పై ఆరోపణల విషయంలో పట్టు సడలిస్తున్నారని అంటున్నారు. ఇండియాలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద 0ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రాజకీయ పార్టీలన్నీ సిబిఐ విచారణ డిమాండ్ చేశాయి. చివరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు అప్పుడు పిసిసి అధ్యక్షులుగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఉన్న ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారుగా ఉన్న మహమ్మద్ అలీ షబ్బీర్ వంటి సీనియర్లు కూడా సిబిఐ విచారణకు ముక్తకంఠంతో డిమాండ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి బలమైన గొంతుకగా మారిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే తీవ్రత తగ్గించారనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి కాగానే నేరుగా సి.బి.ఐ విచారణకు కేంద్రానికి లేఖ రాయకుండా కాలయాపన చేయడంలోని ఔషత్యాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ఏజెన్సీలకు కాళేశ్వరం పై విచారణ జరిపించే బాధ్యత అప్పగించకుండా తాత్సారం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. పారదర్శకమైన పాలనకు పట్టం కడతానని హామీ ఇచ్చి, రెండు నెలలు తిరగకముందే మాట తప్పారని , మడమ తిప్పారనే ప్రచారానికి బలం చేకూరుతోంది. వివిధ పార్టీల నుంచి సిబిఐ విచారణకు డిమాండ్ వినవస్తున్నప్పటికీ కేవలం నిపుణుల కమిటీతోనే కాలయాపన చేసే దిశగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని అపవాదును కూడగట్టుకుంటున్నారు.

**రాహుల్ గాంధీతో కలిసి సందర్శన :** ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి గత నవంబర్ రెండో తేదీన మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మునిగిపోయిన ఒక చెరువును కూడా సందర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారలోకి రాగానే తిన్నదంతా కక్కిస్తామని అన్నారు.



### అవినీతి నిగ్గు తేలుస్తాం : ఉత్తంకుమార్ రెడ్డి

గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కూడా ఎన్నికలకు ముందు కాళేశ్వరంపై విచారణ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జరిపించడం జరుగుతుందని ప్రకటించారు. కాళేశ్వరం అక్రమాలపై విచారించే క్రమంలో ఆయన క్షేత్రస్థాయిలో కూడా ఇతర మంత్రులతో కలిసి సందర్శించారు. కాళేశ్వరం అక్రమాలపై విచారణకు ఆదేశిస్తామని ఉత్తం కుమార్ రెడ్డి గత డిసెంబర్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించారు.

ప్రాజెక్టు వల్ల కేసీఆర్ ను చంపేస్తారని ఘాటైన వ్యాఖ్యలను చేశారు. గత ప్రభుత్వాన్ని నిందించే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ర్యాలీలలో మాక్ ఏటీఎం సైతం ఏర్పాటు చేశారు.

**ముఖ్యమంత్రితో విభేదిస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి? :** ఇలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు సంబంధించి జరుగుతున్న రాద్ధాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి భేదాభిప్రాయాలు పొడసూపి నట్టు సమాచారం. విచారణను మేడిగడ్డ కుంగిపోవడం వరకే పరిమితం చేయాలని యోచనలో ఉత్తంకుమార్ రెడ్డి ఉన్నారని భావిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం సిబిఐ విచారణ లేదా జ్యుడీషియల్ విచారణ అంటూ విస్తృతంగా ప్రకటనలు చేశారు. చివరకు నిపుణుల కమిటీకి పరిమితమవడం విమర్శలకు తావిచ్చింది.

పార్టీ ప్రయోజనాలకు భంగకరమనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఎన్నికలకు ముందు ప్రచారంలో కాళేశ్వరం పై అన్ని తానై ముఖ్యమంత్రి వ్యవహరించారు .పెద్ద ఎత్తున ప్రసంగాలు చేశారు. తాజాగా అనుసరిస్తున్న నిర్లిప్తతవల్ల కాంగ్రెస్ కు సమీప భవిష్యత్తులో చిక్కులు తప్పవని అభిప్రాయం సర్వత్ర వినవస్తోంది.



**మహమ్మద్ అలీ షబ్బీర్ మండిపాటు :** వ ా జీ మంత్రి, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు అయిన మహమ్మద్ అలీ షబ్బీర్ సైతం కాళేశ్వరం ప్రాజెక్టు పై స్పందించారు. గత ఆగస్టు నెల 18వ తేదీన ఆయన కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర సింగ్ శెకావత్ దృష్టికి పలు అంశాలు కాళేశ్వరం అవకతవక లపై సిబిఐ విచారణకు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు , కేసీఆర్ కుటుంబం మరియు ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అందరి కార్యకలాపాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.స్వయంగా ఈ ప్రాజెక్టు కార్యకలాపాలను ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పర్యవేక్షించడానికి తప్పు పట్టారు. తమ పార్టీ కాళేశ్వరం అవినీతి వ్యవహారాన్ని సీరియస్ గా పరిగణిస్తున్నదని స్పష్టం చేశారు.

**– వి.వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్**

**రేవంత్ రెడ్డి నోట జుడిషియల్ మాట :** ఒక దశలో ప్రస్తుతం ముఖ్యమంత్రి, ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షుని హెూదాలో కే సి ఆర్ సర్కార్ పై తీవ్రస్థాయిలో రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో సందర్భంలో సిబిఐతో విచారణ జరిపించాలని కూడా కోరడం జరిగింది. ఒక సందర్భంలో సెంట్రల్ విజిలెన్స్ కూడా దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కాగానే ఆ మాటనే మర్చిపోయారని విమర్శలను విపక్షాలు ఎక్కుపెడుతున్నాయి. వరదలు లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ వంతెన కృంగిపోవడాన్ని కూడా సీరియస్ గా పరిగణిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ చంపేశారని ఆరోపించారు. ఇప్పుడు



**సీఎం వైఖరి తూతూ మంత్రం చందమేనా :** ఎన్నికలకు ముందు రాజకీయ లబ్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలతో రాజకీయ లబ్ధి పొందాలని అపవాదు ఉంది. అధికారంలోకి రాకముందు ఒక తీరున, ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మరొక రీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై నిపుణుల కమిటీ నియామకం వల్ల జ్యుడీషియల్ అధికారాలు, కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు మృగ్యమని నిపుణుల వాదన.నిపుణుల కమిటీ కేవలం కంటి తుడుపు చర్య మాత్రమేననే ఆరోపనాస్త్రాలను విపక్షాలు సైతం సంధిస్తున్నాయి. కాళేశ్వరంపై ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలకు, అధికారంలోకి వచ్చిన అనంతరం చేతలకు పొంతన లేకుండా పోయిందని పరిశీలకులు అంటున్నారు. ఫలితంగా అధికార పక్షానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల దృష్టిలో నెగిటివ్ సంకేతాలు వెళ్లడం ఖాయమని చెబుతున్నారు. ముఖ్యమంత్రి లో ఇలాంటి మెతక వైఖరిని తాము సైతం ఊహించలేదనే సందేహాలను పార్టీ శ్రేణుల నుంచి కూడా వినవస్తుండడం కొసమెరుపు.

**పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం :** ముఖ్యమంత్రి అనుసరిస్తున్న వైఖరి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్



### కాగ్ కు షర్మిల ఫిర్యాదు

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని పూర్వ వైఎస్ఆర్పిపి అధ్యక్షురాలు, ప్రస్తుత ఏపీసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల కాగ్‌కి ఫిర్యాదు చేశారుసమస్యను పరిశీలించేందుకు స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తామని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆమెకు హామీ ఇచ్చారని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని వైఎస్ షర్మిల కాగ్‌కి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించిన వైఎస్ షర్మిల 2023 అక్టోబర్ 21న శుక్రవారం న్యూఢిల్లీలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గిరిజా ప్రసాద్ ముర్మును కలిశారు. టీఆర్ఎస్ నాయకులు, ఎంపిక చేసిన కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ప్రాజెక్టులో అవినీతి, నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేసిన ఆమె వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఖజానాకు సుమారు రూ. 1.20 లక్షల కోట్ల నష్టం కలిగించిన ప్రాజెక్టుపై విచారణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### కాళేశ్వరం పై కాగ్ కన్నెర్ర?

#### స్పందించని సీఎం

త్వరలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం రాజకీయ ప్రకంపనలు సృష్టించనున్నది. అసెంబ్లీ ఎన్నికలలోనే కాకుండా, అనంతరం కూడా కాళేశ్వరం అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నది. ఫలితంగానే ఈ విషయమై ప్రత్యేకంగా ప్రభుత్వం ఫోకస్ చేసింది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన అంశాలు సర్కార్ చేతికి చిక్కినప్పటికీ మారిన తాజా పరిణామాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తున్నది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారం కాంగ్రెస్ సర్కార్ కు అందినప్పటికీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉంది. నివేదిక ప్రాతిపదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయాలు ప్రకటించే అవకాశాలు లేకపోలేదని అంతా భావించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన పలువురు మంత్రులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కాళేశ్వరం నిగ్గు తేలుస్తామంటూ స్పష్టికరించినప్పటికీ సీఎం మాటలన్నీ ఆరంభ శూరత్వమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సిబిఐ సిద్ధం

#### హైకోర్టులో సంచలనం, కౌంటర్ అఫిడవిట్ దాఖలు

మరోవైపు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి డి. కళ్యాణ్ చక్రవర్తి హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ ప్రకంపనలు సృష్టిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ పరిణామం ఇరకాటంగా పరిణమించింది. ఎన్నికలకు ముందు కేంద్ర ఏజెన్సీ లతో విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి, అధికార పగ్గాలు చేపట్టగానే నిపుణుల కమిటీ అంటూ చట్టపరమైన అధికారాలు లేని వ్యవస్థకు మొగ్గ చూపడం పట్ల విమర్శలు వస్తున్నాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రాజెక్టు దర్యాప్తుకు సంబంధించి హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో కీలకమైన అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పై విచారణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా కౌంటర్ అఫిడవిట్ లో స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదని, దీనికి సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో సిబిఐ నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నదని రామ్మోహన్ రెడ్డి అనే అడ్వకేట్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలోనే దీనికి ప్రతిగా కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ అధికారి కళ్యాణ చక్రవర్తి అనేక అంశాలను ప్రస్తావించారు. సిబిఐ విచారణ కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఆయన పేర్కొన్నారు. కనీసం బ్యాంకుల కన్సార్టియం నుంచి కూడా ఫిర్యాదులు రాలేదని చెప్పారు. అఫిడవిట్ లో ఆయన సిబిఐ కి ఉన్న విచారణ పరిధులను పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగానికి సంబంధించి ప్రజా ప్రతినిధుల మరియు కేంద్ర ప్రభుత్వ వ్యవస్థల పట్ల సిబిఐ వైఖరిని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న నష్టం పై విచారణ జరిపేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, పరిధి,పరిమితులు కూడా లేవని చెప్పారు. కోర్టు నుంచి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఉన్న పక్షంలో కచ్చితంగా సిబిఐ విచారణకు సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని ఫిర్యాదు అందితే విచారణ ప్రారంభించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణకు సంబంధించి సిబ్బందిని ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును సిబిఐ తరపున కోరారు. విచారణకు సంబంధించి వివిధ శాఖలకు చెందిన పెద్ద ఎత్తున యంత్రాంగాన్ని కూడా నియమించుకోవాల్సి వస్తుందని అన్నారు. సిబిఐ ,ఎసిబి హైదరాబాద్ బ్రాంచ్ అధికారులు ఈ కేసు కు సంబంధించి ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు అఫిడవిట్ లో పేర్కొన్నారు. అదేవిధంగా ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, ఆరుగురు ఇన్స్పెక్టర్లు, నలుగురు సబ్ ఇన్స్పెక్టర్లు ,సరిపడా సబార్డినేట్ ఇబ్బంది మరియు కార్యాలయం, వాహనాలను సమకూర్చే విధంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా హైకోర్టును అభ్యర్థించారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తామని కూడా సిబిఐ తరపున స్పష్టం చేశారు.

### సిబిఐ విచారణకే కిషన్ రెడ్డి మొగ్గు

#### చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సర్కార్ కు సవాల్



ఇదిలా ఉండగా కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం కాళేశ్వరం అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐ విచారణ కోరి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.కాళేశ్వర%శీ% ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు చేసిన రూ. లక్ష కోట్ల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పడం లేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజాధనాన్ని గోదాట్లో కలిపారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అవగాహన ఒప్పందం కుదరకపోతే కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అవినీతి పట్ల అనేకసార్లు ప్రస్తావించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే,బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలు, ప్రాజెక్టుల్లో స్కాంలపై దర్యాప్తు చేపడుతామని రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వెచ్చించిన లక్షకోట్లు ఏమయ్యాయని, ముఖ్యమంత్రి రేవంత్ గతంలో ఏం మాట్లాడారో ప్రజలు గుర్తించాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు లైఫ్ లైన్ గా ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ కుంగింది,అన్నారం బ్యారేజీ గ్యారెంటీ లేకుండా పోయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంతో ప్రజాధనాన్ని గోదావరిపాలు చేశారని ఆరోపించారు. 21 అక్టోబరు, 2023న కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగాయని, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనపై నాడు కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి లేఖ రాశామన్నారు.దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ద్వారా ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిందని, 24 అక్టోబరు, 2023న హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ ప్రాజెక్టును విజిట్ చేసి జరిగిన నష్టాన్ని, నిర్మాణంలో జరిగిన పొరపాట్ల గురించి ఆరా తీసినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి చర్చించారని 20 అంశాలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మరిన్ని వివరాలు కావాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరితే తప్పించుకున్నారన్నారు. కేవలం 11 అంశాలపై మాత్రమే అరకొరగా సమాధానమిచ్చారని చెప్పారు.

## మేడ్ ఇన్ ఇండియా గెలాక్సీ ఎస్ 24 సిరీస్ వచ్చేసిందోచ్



గురుగ్రామ్ - శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన ప్రతిష్టాత్మకమైన గెలాక్సీ ఎస్ 24 సిరీస్ భారతదేశంలో విక్రయించబడుతోంది. మేడ్ ఇన్ ఇండయా గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా , గెలాక్సీ ఎస్ 24+ మరియు గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్ఫోన్లు లైవ్ ట్రాన్స్లేట్, ఇంటర్ప్రెటర్, చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్ మరియు ట్రాన్స్క్రిప్ట్ అసిస్ట్ ఫీచర్లతో వస్తాయి. శాంసంగ్ కీబోర్డ్లో నిర్మించబడిన ఏఐ హిందీతో సహా 13 భాషల్లో వాస్తవ సమయంలో సందేశాలను అనువదించగలదు. కారులో, ఆండ్రాయిడ్ ఆటో స్వయంచాలకంగా ఇన్కమింగ్ సందేశాలను సంగ్రహిస్తుంది మరియు సంబంధిత ప్రత్యుత్తరాలు మరియు చర్యలను సూచిస్తుంది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ గూగుల్తో సహజమైన, సంజ్ఞతో నడిచే 'సర్కిల్ టు సెర్చ్'ని ప్రారంభించిన మొదటి ఫోన్గా శోధన చరిత్రలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ఉపయోగకరమైన, అధిక-నాణ్యత శోధన ఫలితాలను చూడటానికి వినియోగదారులు గెలాక్సీ ఎస్ 24 స్క్రీన్పై సర్కిల్ చేయవచ్చు, హైలైట్ చేయవచ్చు, స్క్రైబ్ చేయవచ్చు లేదా ఏదైనా నొక్కవచ్చు. నిర్దిష్ట శోధనల కోసం, జెనరేటివ్ ఏఐ -శక్తితో కూడిన ఓవర్వ్యూలు వెబ్ అంతటా సేకరించిన సహాయక సమాచారాన్ని మరియు సందర్భాన్ని అందించగలవు.




## తిరుపతి కెప్టెన్లపై దృష్టి సారించిన రాపిడో

తిరుపతి : భారతదేశానికి చెందిన ప్రముఖ ప్రయాణ యాప్ రాపిడో, దాని కెప్టెన్ల స్థిరత్వం మరియు అసాధారణమైన సహకారానికి నివాళులర్పిస్తూ తిరుపతిలో తమ తొలి రివార్డ్స్ రికగ్నిషన్ వేడుకను నిర్వహించింది. తిరుపతి కార్యక్రమం 250 మంది కెప్టెన్లను ఒకచోట చేర్చింది, రాపిడో అధిరోహణపై వారి మహోన్నత తోడ్పాటును నొక్కి చెప్పింది. అవార్డుల బహుకరణ మరియు ఇంటరాక్టివ్ కార్యకలాపాలతో ప్రారంభించిన కార్యక్రమం లో సవాళ్లను అధిగమించడానికి స్ఫూర్తిదాయకమైన కథనాలను కెప్టెన్లు పంచుకున్నారు, ఆర్థిక స్థిరత్వాన్ని అందించడంలో రాపిడో యొక్క కీలక పాత్రను హైలైట్ చేశారు. ప్రతిష్టాత్మక అవార్డులతో పాటు, మైక్రోవేవ్లు, స్మార్ట్వాచ్లు, పవర్ బ్యాంక్లు, వైర్లెస్ ఇయర్ఫోన్లు వంటి ఆచరణాత్మక బహుమతులు వారికి అందించబడ్డాయి, ఇది రాపిడో కథనాన్ని రూపొందించడంలో కెప్టెన్ల కీలక పాత్రకు నిజమైన ప్రశంసలను సూచిస్తుంది.

ఈ సందర్భంగా ర్యాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ.. కెప్టెన్ల సంక్షేమం, సాధికారత మా ముందున్న ముఖ్య ఆందోళన. ఆర్థిక సవాళ్లను అధిగమించటం లో , కెప్టెన్లకు మార్గనిర్దేశం చేయడంలో, నమ్మకమైన ఆదాయ వనరును అందించడంలో రాపిడో కీలకపాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమాలు మా అంకితభావం కలిగిన కెప్టెన్ల కోసం సురక్షితమైన మరియు ఆధారపడదగిన ప్రయాణాన్ని ప్రోత్సహించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి అని అన్నారు

## ఉపాధి అవకాశాలిచ్చేలా బడ్జెట్
### రామ్‌కీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం నంద కిషోర్



భారతదేశం వేగవంతమైన పట్టణీకరణ ద్వారా పురోగమిస్తున్నందున, గృహనిర్మాణం, ఇంధన భద్రత మరియు ఉపాధి అభివృద్ధి చెందుతున్న మధ్యతరగతి అవసరాలను తీర్చడానికి కొత్త పథకాలను రూపొందించడంలో ప్రజల-కేంద్రీకృత మరియు సమ్మిళిత విధానం కోసం కృషిచేస్తున్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని రామ్ కీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం నంద కిషోర్ అన్నారు. కేంద్ర బడ్జెట్పై ఆయన మాట్లాడుతూ గత 4 సంవత్సరాలలో క్యాపెక్స్ ఖర్చు మూడు రెట్లు పెరిగినప్పటికీ, 2024 బడ్జెట్లో 3.4% జిడిపిని మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం ద్వారా ఈ వేగాన్ని స్థిరంగా ఉంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆధునిక మరియు స్థిరమైన మౌలిక సదుపాయాలను నిర్మించడానికి 11.1 లక్షల కోట్లు వెచ్చించబడతాయి. ఇది ఉపాధి అవకాశాలు మరియు ఆదాయ ఉత్పత్తి పరంగా అద్భుతమైన ఆర్థిక వృద్ధికి దారి తీస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసారు.

## ముంబై ఫ్యాషన్ వరల్డ్‌లో
### కెకెసిఎల్ ఇంటిగ్రిటీ ఎడబ్ల్యూ 24 పురుషుల కలెక్షన్

ముంబై, : యువతను లక్ష్యంగా చేసుకున్న పురుషుల ఫ్యాషన్ బ్రాండ్ ఇంటెగ్రిటీ, , ముంబై ఫ్యాషన్ వరల్డ్ 6వ ఎడిషన్లో తన ఆటమ్-వింటర్ 2024 సేకరణను ప్రదర్శించింది. కెకెసిఎల్ అతిపెద్ద తయారీ సౌకర్యం నుండి వచ్చిన, ఎడబ్ల్యూ 24 వివిధ బట్టలు, లేయర్లు మరియు అల్లికలను సృజనాత్మకంగా ప్రదర్శిస్తుంది, పురుషుల ఫ్యాషన్కు తాజా మరియు ఉత్సాహభరితమైన దృక్పథాన్ని తీసుకువస్తుంది. తాజా ఫ్యాషన్ ట్రెండ్లను ప్రీమియం నాణ్యతతో కలిపి, సరసమైన ధరల శ్రేణిలో అందించబడిన సేకరణకు వాణిజ్య భాగస్వాముల నుండి అత్యంత సానుకూల స్పందన లభించింది. కెకెసిఎల్ డైరెక్టర్ వికాస్ జైన్ మాట్లాడుతూ మాలో ఒక భాగమైన ఇంటిగ్రిటీ, దేశం అంతటా యువత కోసం ఫ్యాషన్ని పునర్నిర్వచించటానికి దాని నిబద్ధతను స్థిరంగా కొనసాగిస్తుంది. మా ఎడబ్ల్యూ 24 మెన్స్ కలెక్షన్ నేటి యువత యొక్క శక్తివంతమైన మరియు స్వతంత్ర స్ఫూర్తి పట్ల ఒక సెలబ్రేషన్. ఫ్యాషన్ ఔత్సాహికులను ఆకట్టుకుంటున్న సేకరణను క్యూరేట్ చేస్తూ, ప్రతి వస్త్రానికి జీవశక్తిని నింపాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ
### నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : సమాచార పౌర సంబంధాల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం (ఐ అండ్ పిఆర్ యూనిట్) క్యాలండర్-2024 యొక్క వాల్ క్యాలండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమం సమాచార కార్యాలయం బోర్డు రూమ్లో ఉన్నతాధికారులు, సిబ్బంది సమక్షంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె. అశోక్‌రెడ్డి ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సమాచార శాఖ యొక్క ప్రాముఖ్యతను, ఉద్యోగుల యెక్క విధి నిర్వహణ, బాధ్యతల గురించి అభినందిస్తూ కమిషనర్ అమూల్యమైన సూచనలు సిబ్బందికి సూచిస్తూ, మన శాఖకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు డి. జితేందర్, కార్యదర్శి కె. అనిల్‌కుమార్, ట్రెజరర్ టి. దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జి. శ్రీలతాదేవి, ఉమేష్ బాజ్‌పేయి, జాయింట్ సెక్రటరీలు ఎం. మీనాక్షి, ఆర్. నరేష్, సి. నాగరాజు, పబ్లిసిటీ సెక్రెటరీ వి. ఇందిర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి. రాజు, ఇ.సి. మెంబర్స్ ఎస్. సంగీత, టి. స్వర్ణలత, ఎన్. రాజ్‌కుమార్, ఎంఎ మజీద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ క్యాలెండర్-2024ను ఆవిష్కరిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఉన్నతాధికారులు కిశోర్‌బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అదనపు సంచాలకులు), సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్, డి. శ్రీనివాస్, కె. వెంకటరమణ, ఎన్. వెంకటేశ్వర్‌రావు, ముర్తుజా, రాధాకిషన్, వై. వెంకటేశ్వర్లు, సమాచార శాఖ సిబ్బంది పాల్గొని క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 2వ ఒడిశా మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంటర్నేషనల్
# ఎక్స్‌పో 2024లో గ్లోబల్ మైనింగ్ ఆవిష్కరణలు

ఫ్యూచర్స్ ట్రేడ్ ఫెయిర్ అండ్ ఈవెంట్స్ ప్రై.లి. ద్వారా భువనేశ్వర్ త్వరలో అత్యంత ఎదురు చూస్తున్న 2వ ఒడిషా మైనింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంటర్నేషనల్ ఎక్స్పోను నిర్వహించనుంది. గ్లోబల్ మైనింగ్ మరియు అనుబంధ పరిశ్రమపై ప్రత్యేకమైన అంతర్జాతీయ బి2బి వాణిజ్య ప్రదర్శన. ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు భువనేశ్వర్లోని బారాముండా గ్రౌండ్లో ట్రేడ్ షో జరగనుంది. ఒడిషా అసెంబ్లీ ఆఫ్ స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్, పిహెచ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మరియు ఇతర ట్రేడ్ బాడీల మద్దతుతో నిర్వహించబడిన ఈ ఎక్స్పో ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ సంబంధిత ఉత్పత్తులు, సేవలు మరియు సరఫరాలలో అత్యాధునిక పురోగతులను ఆవిష్కరిస్తామని హామీ ఇచ్చింది. భారతదేశం యొక్క ఖనిజ కేంద్రంగా ప్రసిద్ధి చెందిన ఒడిశాలో




క్రోమైట్, నికెల్, బాక్సైట్, మాంగనీస్, ఇనుప ఖనిజం మరియు బొగ్గు గణనీయమైన నిల్వలు ఉన్నాయి.

ఈ లాభదాయకమైన మార్కెట్లోకి ప్రవేశించడానికి, బ్రాండ్ దృశ్యమానతను మెరుగుపరచడానికి మరియు పరిశ్రమ నాయకులు మరియు నిర్ణయాధికారులతో కనెక్ట్ అవ్వడానికి వ్యాపారాలకు ఈ ఎక్స్పో ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. డైరెక్టర్ నమిత్ గుప్తా మాట్లాడుతూ - ప్రోయాక్టివ్ కార్యక్రమాల ద్వారా మైనింగ్ పరిశ్రమ వృద్ధిని పెంపొందించడంలో ప్రభుత్వం తన నిబద్ధతను ప్రశంసనీయంగా ప్రదర్శించింది. వ్యూహాత్మక విధానాలను అమలు చేయడం ద్వారా మరియు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా, వారు పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా ఈ కీలక రంగంలో స్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం చేసారు . బాధ్యతాయుతమైన మరియు నైతికమైన మైనింగ్ పద్ధతులపై ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది,

ఇది ముందుకు-ఆలోచించే విధానాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ప్రయత్నాలు ఈ ప్రాంతం యొక్క ఆర్థిక శ్రేయస్సుకు దోహదపడటమే కాకుండా పర్యావరణ స్థిరత్వంతో పారిశ్రామిక వృద్ధిని సమతుల్యం చేయడంలో ప్రభుత్వ అంకితభావాన్ని గట్టిగా చెబుతాయి అని తెలిపారు.

# సిగ్నిఫై సోలార్ సిటీ లైటింగ్‌తో అయోధ్య మరింత ప్రకాశవంతం



లైటింగ్లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న సిగ్నిఫై , అయోధ్య సోలార్ సిటీ లైటింగ్ ప్రాజెక్ట్ యొక్క బెంచ్మార్కింగ్ ఎగ్జిక్యూషన్ను ప్రకటించింది, ఇది అయోధ్యను స్మార్ట్ సోలార్ లైటింగ్ సిటీగా మార్చే లక్ష్యంతో ఒక ముఖ్యమైన చొరవ . అయోధ్య సోలార్ సిటీలో 600+ ఫిలిప్స్ అర్బన్సొర్క్, సోలార్ వర్టికల్ ఇంటిగ్రేటెడ్ పోల్ సొల్యూషన్ స్ట్రీట్లైట్లను వ్యవస్థాపించడం ద్వారా ఈ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది - 2024లో లక్షలాది మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ కొత్త పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, అదనపు వనరుల విభాగం, గోఅప్ (యుపిఎన్ఈడిఏ ) రెన్యూవబుల్ ఎనర్జీ యొక్క నోడల్ ఏజెన్సీకి అనుగుణంగా అమలు చేయబడింది , ఇది 600+ యూనిట్లను ఉపయోగించి ప్రపంచంలోనే అతిపెద్ద రికార్డుగా ఉంది. ఫిలిప్స్ అర్బన్సొర్క్, సోలార్ వర్టికల్ ఇంటిగ్రేటెడ్ పోల్ సొల్యూషన్ మరియు లిథియం-అయాన్ బ్యాటరీ (6-మీటర్ పోల్, 400 వాట్స్ సోలార్ ప్యానెల్ 100 ఏంప్ లైఫ్పిఓ 4 బ్యాటరీ, 44వాట్ సోలార్ స్ట్రీట్లైట్) అయోధ్య అంతటా. విస్తరించింది. సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సిఇఒ సుమిత్ జోషి మాట్లాడుతూ , ప్రపంచవ్యాప్తంగా రికార్డు సృష్టించిన మా అత్యాధునిక స్మార్ట్ సోలార్ లైటింగ్ సొల్యూషన్లతో అయోధ్యను వెలిగించడంలో సిగ్నిఫై కీలక పాత్ర పోషించినందుకు గర్వంగా ఉంది. అయోధ్య సోలార్ సిటీ లైటింగ్ ప్రాజెక్ట్ స్థిరత్వం , ఆవిష్కరణలు మరియు శక్తివంతమైన పట్టణ వాతావరణాలను సృష్టించడం పట్ల మా నిబద్ధతకు నిదర్శనం.

ఈ ప్రాజెక్ట్ నగరం యొక్క సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు పచ్చని రేపటి కోసం అత్యాధునిక లైటింగ్ పరిష్కారాలను అందిస్తుంది. ఈ అద్భుతమైన మైలురాయి ఒక పరిశ్రమ నాయకుడిగా మా స్థానాన్ని బలపరుస్తుంది, ఆవిష్కరణ మరియు స్థిరమైన పట్టణ అభివృద్ధి యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.

# ఫిబ్రవరి 8 నుంచి ఐక్యూ నియో 9 ప్రో ప్రీ బుకింగ్స్

హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ నియో 9 ప్రో కోసం ప్రీ-బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. 2024 ఫిబ్రవరి 22 న అధికారిక లాంచ్ కు ముందు, డివైజ్ ప్రీ-బుకింగ్ యొక్క ఎక్స్ క్లూజివ్ ఆఫర్ 2024 ఫిబ్రవరి 8, మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రారంభమవుతుంది. ఫ్లాగ్ షిప్ స్థాయి పనితీరు మరియు అద్భుతమైన హస్తకళా నైపుణ్యంతో, ఈ స్మార్ట్ ఫోన్ తన కొత్త బెంచ్ మార్క్ ను ఏర్పాటు చేస్తుంది. క్వాల్ కాం స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 మొబైల్ ప్లాట్ ఫామ్ పై ఐక్యూ నియో 9 ప్రో పనిచేస్తుంది. 8+256 జీబీ, 12+256 జీబీ అనే రెండు వేరియంట్లలో 1.7 మిలియన్ ప్లస్ టీయూ



బెంచ్ మార్క్ స్కోర్ కలిగిన ఈ ఫోన్ వినియోగదారులకు లభ్యం కానుంది.

గేమింగ్ ఔత్సాహికులు ఐక్యూ యొక్క స్వంత సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ1 తో అసమానమైన గేమింగ్ అనుభవాన్ని ఆస్వాదించవచ్చు, ఇది 144 ఎఫ్పిఎస్ గేమింగ్ మరియు 900 పిక్సెల్ సూపర్ రిజల్యూషన్ను అందిస్తుంది. ఇది సున్నితమైన మరియు ఇమ్మర్సివ్ గేమింగ్ సెషన్ను నిర్ధారిస్తుంది. అద్భుతమైన డిజైన్ మరియు డిస్ప్లే ఫీచర్లతో బోల్డ్ స్టేట్మెంట్ తో ఐక్యూ నియో 9 ప్రో వైబ్రెంట్ డ్యూయల్ టోన్ మరియు ప్రీమియం లెదర్ డిజైన్ ను కలిగి ఉంది.

ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకమైన కెమెరా మాడ్యూల్ మరియు అత్యాధునిక ఫ్లాగ్షిప్ 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 920 కెమెరాను కలిగి ఉంది. ఇది అద్భుతమైన రాత్రి ఫోటోగ్రఫీ కోసం అసాధారణమైన తక్కువ-కాంతి పనితీరును అందిస్తుంది.

# ఇండియా స్టోన్ మార్ట్ 2024లో పోర్టబుల్ స్క్రూ కంప్రెషర్లు

ప్రపంచంలో ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఈఎల్జీఐ ఎక్విప్మెంట్స్ పీజీ550-215 అనే సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్టబుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్ను ఆవిష్కరించింది. రాజస్థాన్లోని జైపూర్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ (జేఈసీసీ)లో జరుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిషన్లో దీన్ని పరిచయం చేసింది. అవుట్ డోర్ మెషినరీ ఏరియా బిలోని ఈఎల్జీఐ బూత్ 6 వద్ద, మైనింగ్ పరిశ్రమ కోసం ఈఎల్జీఐ వారి విద్యుత్ ఆధారిత పీజీ110 ఈ, పీజీ55 ఈ, పీజీ75 ఈ పోర్టబుల్ ఎయిర్ కంప్రెషర్లను కూడా ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ స్టోన్ ఇండస్ట్రీ ట్రేడ్ ఫెయిర్ 2024 ఎడిషన్కు ప్రపంచవ్యాప్తంగా రాతి పరిశ్రమ నుంచి 30,000 మందికి పైగా సందర్శకులు, కీలక నిర్ణయాలు తీసుకునేవారు హాజరవుతారని భావిస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పీజీ 550-215 నిర్మాణ, మైనింగ్ రంగాల్లో వినియోగదారులకు మెరుగైన పనితీరు, విశ్వసనీయత, లాభదాయకతను అందించేందుకు తయారైంది. కంప్రెసర్ 3-దశల ఎయిర్ ఫిల్ట్రేషన్ సిస్టమ్ సరైన పనితీరును అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ ప్యానెల్ మెరుగైన భద్రత, విశ్వసనీయత, డ్రిల్లర్-




అనుకూల కార్యకలాపాలకు వీలుగా ఉంటుంది. పెద్ద తలుపులు, బలమైన పందిరి ఉన్న కంప్రెసర్ అప్టైమ్ డిజైన్, సులభమైన నిర్వహణ, మెరుగైన మన్నిక, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుంచి రక్షణ కల్పిస్తుంది. అదనంగా, ఈఎల్జీఐ వారికి దేశవ్యాప్తంగా ఉన్న నెట్వర్క్ సర్వీస్ సెంటర్లు, శిక్షణ పొందిన సర్వీస్ టెక్నీషియన్లు ప్రతి కస్టమర్కు అంతరాయం లేని కార్యకలాపాలను అందిస్తారు.

# సింపుల్ నుంచి వస్తున్న సోప్ ఫ్రీ స్కిన్ కేర్ ఉత్పత్తులు




హైదరాబాద్ చలికాలం వచ్చిందంటే చాలు చర్మం పొడిబారుతుంది. దీనికితోడు సబ్బులు విపరీతంగా ఉపయోగించడం వల్ల చర్మ మరింత పొడిబారిపోతుంది. కొంతమందికి అయితే పొట్టులా కూడా వస్తుంది. చల్లని గాలి వల్ల చర్మంపై ఉన్న తేమ తొలిగిపోతుంది. దీనివల్ల చర్మం పొడిగా మారడం, దురద మరియు చికాకు కలుగుతుంది. దీని నివారణ కోసం మరియు పట్టులాంటి మృదువైన చర్మం కోసం సింపుల్.. చాలా అద్భుతమైన ఉత్పత్తులను అందిస్తుంది. ఇక చలికాలం రావడంతో చర్మ సంరక్షణ కోసం రకరకాల ఉత్పత్తులు ఉపయోగిస్తే ఆర్థిక భారాన్ని మరింతగా పెంచేసుకుంటారు. అయితే అవేవీ అవసరం లేకుండా సింపుల్ స్కిన్ కేర్ రిఫషింగ్ ఫేషియల్ వాష్ మరియు హైడ్రేటింగ్ లైట్ మాయిశ్చరైజర్ను పరిచయం చేస్తుంది. ఇవి శీతాకాలపు చర్మ సంరక్షణ కోసం అద్భుతమైన ఉపయోగపడే రెండు ఉత్పత్తులు.

ఇవి చర్మం యొక్క సహజ హైడ్రేషన్ను పునరుద్ధరిస్తుంది. అంతేకాకుండా మాయిశ్చరైజింగ్ ను అందిస్తూ చర్మం మృదువుగా మరియు ప్రకాశవంతంగా ఉండేలా చేస్తుంది. ఈ రెండు ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా చర్మం కాంతివంతంగా, హైడ్రేటెడ్ గా, షీల్డ్ గా, మరియు ప్రకాశవంతంగా సీజన్ అంతా ఉండేలా చూస్తుంది.



## డోజీతో కలిసి స్మార్ట్‌కేర్
# మెడికవర్ కార్యక్రమం

హైదరాబాద్ : భారతదేశంతో సహా 12 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్కేర్ పవర్హౌస్ అయిన మెడికవర్ హాస్పిటల్, డోజీ యొక్క అత్యాధునిక రిమోట్ పేషెంట్ మానిటరింగ్ టెక్నాలజీని ఏకీకృతం చేయడం ద్వారా పేషెంట్ కేర్లో సంచలనాత్మకమైన ప్రయత్నం గా స్మార్ట్కేర్ మెడికవర్ కార్యక్రమంను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ పరివర్తన కార్యక్రమం ఆరోగ్య సంరక్షణ మరియు దేశంలో రోగి భద్రత పరంగా నూతన ప్రమాణాలను నిర్దేశించాలనే మెడికవర్ యొక్క తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర అంతటా అసాధారణమైన మల్టీస్పెషాలిటీ కేర్కు పేరుగాంచిన మెడికవర్ హాస్పిటల్స్, రోగుల భద్రత పరంగా నూతన శకానికి నాంది పలుకుతూ డోజీ యొక్క 'మేడ్-ఇన్-ఇండియా' సాంకేతికతను స్వీకరిస్తోంది. రోగులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తామనే భరోసా అందించటాని నూతన ప్రమాణాలను ఏర్పాటు చేసే దిశగా వేసిన కీలకమైన ముందడుగును స్మార్ట్కేర్ మెడికవర్ కార్యక్రమం సూచిస్తుంది. డోజీ క్లౌడ్-ఆధారిత సొల్యూషన్ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు సౌకర్యవంతమైన కేంద్రీకృత మరియు రిమోట్ పేషెంట్ మానిటరింగ్తో సాధికారతను అందిస్తుంది, భద్రత మరియు క్లినికల్ ఫలితాలు, రెండింటినీ మెరుగుపరుస్తుంది. డోజీ యొక్క పేటెంట్ పొందిన ఏఐ -ఆధారిత బల్లిస్టోకార్డియోగ్రఫీ సాంకేతికత కీలకమైన వైటల్స్ ను రిమోట్గా పర్యవేక్షిస్తుంది, ఇది వైద్యపరమైన క్షీణతను ముందస్తుగా గుర్తించడంలో సహాయపడుతుంది. సత్య యొక్క పరిశోధన సంభావ్య ప్రభావవంతమైన ఫలితాలను సూచిస్తుంది: ప్రతి 100 డోజీ కనెక్ట్ చేయబడిన పడకల కోసం, 144 మంది ప్రాణాలు కాపాడబడతాయని అంచనా వేయబడినది.

## ఈవిలకు ప్రోత్సాహం ఇచ్చే బడ్జెట్




ఈవీ వాహనాల విస్తరించడం మరియు తయారీ మరియు ఛార్జింగ్తో కూడిన పర్యావరణ వ్యవస్థను ఏకీకృతం చేయడం అనే ప్రభుత్వ ప్రతిష్టాత్మక లక్ష్యం గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ 2024లో ప్రకటించిన చర్యలనుఅత్యంత ప్రశంసనీయం అని ఫ్రెష్ బస్ వ్యవస్థాపకుడు సిఈఓ సుధాకర్ రెడ్డి చిర్రా అన్నారు. ఇ-వాహనాల స్వీకరణ కేవలం తక్కువ కర్బన ఉద్గారాలకు దోహదపడదు అలాగే తక్కువ ఖర్చుతో కూడుకున్నది. బలమైన చెల్లింపు రక్షణ విధానంతో, మా కమ్యూనిటీల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు సరిపోయే సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన ఇంటర్సిటీ బస్సు సేవలను అందించడం ద్వారా మారుతున్న ప్రయాణ ప్రకృతి దృశ్యానికి మేము సహకరించగలము. ఈ బడ్జెట్ ప్రకటన భారతదేశం యొక్క గ్రీన్ మొబిలిటీ వాతావరణాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది మరియు పరిశుభ్రమైన, పచ్చటి భవిష్యత్తు కోసం మా భాగస్వామ్య సామూహిక సాధనలో ఒక మైలురాయిని సూచిస్తుందన్నారు.

## నువోకో విస్టాస్ అధునాతన రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్

ముంబై : భారతదేశంలోని ఐదవ-అతిపెద్ద సిమెంట్ గ్రూప్ అయిన నువోకో విస్టాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సందడిగా ఉన్న మహానగరం హైద రాబాద్లో సరికొత్త రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ను ప్రారంభించడంతో నాణ్యత, సమర్థత పట్ల తన నిబద్ధతను బలోపేతం చేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు వేసింది. కొత్త ప్లాంట్ ఈ ప్రాంతం లో 5వది. ఉంది ఎన్నో సౌకర్యాలతో మేడ్చల్లో నెలకొంది. నిర్మాణ సామగ్రి కోసం ఈ ప్రాంతపు విస్తరిస్తున్న అవస రాలను తీర్చడానికి నువోకో తన సామర్థ్యాన్ని విస్తరించింది. మేడ్చల్ ప్లాంట్ను స్థాపించడం ద్వారా కంపెనీ తన మార్కెట్లో అగ్ర గామి స్థానాన్ని పదిలపరుచుకుంది. ఇది 35 కి. మీ. లోపు ఉన్న మియాపూర్, జీడిమెట్లలో మరియు 40 - 60 కి.మీ దూరంలో ఉన్న ఉప్పల్ పటాన్ చెరు లో ఉ న్న తన ప్రస్తుత కేంద్రాలకు నూతన జోడింపు. పారిశ్రామిక, వాణిజ్య, నివాస అభివృద్ధికి సమీపంలో ఉన్న ఈ కేంద్రం మేడ్చల్ వృద్ధికి అధిక సామర్థ్యాన్ని అందిస్తుంది. ప్లాంట్ వ్యూహాత్మక స్థానం త్వరిత మార్కెట్ యాక్సెస్ను నిర్ధారిస్తుంది, తద్వారా ట్రాఫిక్ అంతరాయాలను తగ్గి స్తుంది,కార్యాచరణ నైపుణ్యం పట్ల నువోకో నిబ ద్ధతను నెరవేరుస్తుంది.


Repco Home Finance

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**కడప బ్రాంచ్ :** నెం. 42/452-8-1, 1వ అంతస్తు, వాసవీ ప్లాజా, ఎన్‌జిఓ కాలనీ, కడప - 516002

**డిమాండ్ నోటీసు**

**రుణగ్రహీత:** శ్రీ K. వెంకట రమణా రెడ్డి, S/o. శ్రీ K. వెంకటరామి రెడ్డి, డో.నం.19-1268-1, భాగ్య నగర్ కాలనీ, వార్డ్ నం.19, జమ్మలమడుగు, YSR కడప - 516434, AP. **ఇంకా వద్ద:** M/s వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్, డో.నం.9/657, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, కడప - 516 360. AP. **సహ-రుణగ్రహీత : శ్రీమతి K. శశికళ,** W/o. శ్రీ కె.వి.రమణా రెడ్డి, డి.నెం.19-1268-1, భాగ్య నగర్ కాలనీ, వార్డ్ నెం.19, జమ్మలమడుగు, వైఎస్ఆర్ కడప - 516 434, AP. **హామీదారు I :** శ్రీ **P. వెంకట సుబ్బయ్య,** S/o. శ్రీ P ఈశ్వరయ్య, నం.19/1628, భాగ్యనగర్ కాలనీ, జమ్మలమడుగు, కడప - 516434, AP. **ఇంకా ఇక్కడ: పోస్ట్ మ్యాన్,** ఇండియా పోస్ట్ ఆఫీస్, జమ్మలమడుగు తూర్పు, కడప - 516434, AP. **హామీదారు II : శ్రీ నాగేంద్ర ప్రసాద్,** S/o. శ్రీ B. నరసింహులు, డో.నం.21/56-2B, టీచర్స్ కాలనీ, జమ్మలమడుగు, కడప -516434, AP. **ఇంకా వద్ద :** M/s. **శ్రీ వైష్ణవి ఇండస్ట్రీస్,** నం.21/48/K/5/A, పెద్దపసుపుల రోడ్, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కడప - 516434,AP.

**డిమాండ్ నోటీసు తేదీ:16-12-2023, లోన్ A/C నం.176186000131, మంజూరు తేదీ: 21-01-2014, లోన్ రకం: ఇల్లు/ఫ్లాట్ నిర్మాణం, మంజూరు మొత్తం: రూ.15,00,000/-. NPA తేదీ: 29.08-2023, లోన్ బకాయి మొత్తం రూ. 10,33,157/- 16-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి యొక్క వివరణ**

కడప జిల్లా, జమ్మలమడుగు సబ్ జిల్లా, జమ్మలమడుగు నగర పంచాయతీలోని జమ్మలమడుగు, 19వ బ్లాక్, వెంకటేశ్వర కాలనీలోని డి.నెం.19/1218కి సమీపంలోని గ్రామ పొలాల్లో ఆ భూమి మరియు భవనం మొత్తం 05-07-2012 తేదీన జమ్మలమడుగు నగరపంచాయతీ ఆమోదించినది. 33-G2 Sy.No.408/2 Pyki 0.04 1/4 సెంట్లు లేదా 0.018 హెక్టార్లలో నేలమాళిగను ఏర్పాటు చేసింది సైట్ మొత్తం విస్తీర్ణం 217.8 చదరపు. దానిపై నిర్మించిన భవనంతో గజాలు సరిహద్దులుగా ఉన్నాయి:- తూర్పు : రస్తా, పడమర : మాకుల వెంకటేష్ స్థలం, ఉత్తరం: కానాల సుబ్బారెడ్డి స్థలం, దక్షిణం: పాల శ్రీను, చాకల గురప్ప మరియు ఇతరుల స్థలం, ఈ కొలతలలో: తూర్పు నుండి పడమర వరకు: 66 అడుగులు లేదా 20.02 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 30 అడుగులు లేదా 9.10 మీటర్లు, బేస్మెంట్ కొలత, తూర్పు నుండి పడమర: 44 అడుగులు లేదా 13.35 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 22 అడుగులు లేదా 6.67 మీటర్లు లేదా 968 చదరపు అడుగులు.

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున , మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. **పైన పేర్కొన్న రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్ పోస్టు ద్వారా అకనాలెడ్జ్ డ్యూతో మీ అందరికీ నోటీసు పంపబడింది.** ఈ నోటీసు తేదీ నుండి **60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని** చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & క్రింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,** సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం కలిగి ఉంది, ఇందులో లీజు అసైన్‌మెంట్ సేల్ ద్వారా బదిలీ చేసే హక్కు, సురక్షితమైన ఆస్తుల నిర్వహణ, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయడానికి ఎవరినైనా నియమించండి. సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు.సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**తేది : 16-12-2023**

అధీకృత అధికారి,
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## హైదరాబాద్‌కు చేరుకున్న ఝార్ఖండ్ ఎమ్మెల్యేలు



రాంచీ: ఝార్ఖండ్ నూతన సీఎంగా చంపయీ సోరెన్ ప్రమాణస్వీకారం చేసినప్పటికీ బలపరీక్ష నేపథ్యంలో ఎమ్మెల్యేలు చేజారిపోకుండా జేఎంఎం చర్యలు చేపట్టింది. ఇందుకోసం తమకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలందరినీ హైదరాబాద్కు తరలించింది. ఝార్ఖండ్లోని సంకీర్ణ ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యేలందరూ శుక్రవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. మరోవైపు, ఈనెల 5న బలపరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి అలంగిర్ ఆలం వెల్లడించారు. తొలి కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మెజార్టీని నిరూపించుకొనేందుకు జేఎంఎం సారథ్యంలోని కూటమి ఫిబ్రవరి 5న బలపరీక్షకు సిద్ధమవుతోందని.. రెండు రోజుల పాటు జరిగే అసెంబ్లీ సెషన్లో భాగంగా తొలిరోజు బలపరీక్ష జరుగుతుందని చెప్పారు. సీఎం చంపయీ సోరెన్ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

నాటకీయ పరిణామాల మధ్య హేమంత్ సోరెన్ అరెస్టుతో రాజకీయ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో కొత్త సీఎంగా చంపయీ సోరెన్ను కూటమి ఎమ్మెల్యేలు ఎన్నుకోవడం, ఆ తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటుపైనా కొన్ని గంటల పాటు సందిగ్ధం నెలకొంది. చివరకు చంపయీ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు గురువారం అర్ధరాత్రి గవర్నర్ నుంచి నిర్ణయం వెలువడటంతో ఈ ఉదయం ఆయన రాజ్భవన్లో కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం వంటి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అలాగే, ఆయనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత అలంగిర్ ఆలం, ఆర్జేడీ నేత సత్యానంద్ భోక్తా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# ఆదివాసుల ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాం

**● ఆదివాసీయుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ● రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02, సూర్య మేజర్ న్యూస్ : ఆదివాసులు, గిరిజనుల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆధునిక ప్రపంచానికి చేరువగా అభివృద్ధి బాటలు వేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 38 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపడుతున్న రోడ్లు, భవనాలు, అమరవీరుల స్మృతివనం అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ్య (సీతక్క), రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన మండలి సభ్యులు బల్మూరి వెంకటేష్, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆదివాసుల ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన ఆవాసాలకు 3-ఐ.టి.డి.ఎ. రోడ్ ఇన్ఫ్రా 11 నిధుల నుండి 2 వేల 720 లక్షల రూపాయలతో రోడ్లు, బి.టి. రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా 5 కోట్ల రూపాయలతో ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని, ఇంద్రవెల్లి మండల కేంద్రంలో స్మృతివనం (అమరవీరుల స్థూపం) వద్ద 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఖానాపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో గ్రామీణ త్రాగునీటి సరఫరా ప్రాజెక్టు క్రింద కెరమెరి మండలంలో 60 కోట్ల రూపాయల వ్యయంతో ధనోరా నీటి శుద్ధి కేంద్రం పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమరుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఇంటి స్థలం / ఇండ్ల పంపిణీలో భాగంగా ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామంలో 15 మంది అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత నిస్తూ సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక ఘనత కలిగిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, 5 లక్షల రూపాయల ఇంటి స్థలం / ఇండ్లను అమరుల కుటుంబాలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు తరువాత మొట్టమొదటి సారి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందని, ఆనాటి పోరాటయోధుల ఆలోచనలను ఈ ప్రభుత్వం తూ.చ. తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష

**● రాజ్యసభ ఎన్నికలు రసవత్తరమే ● మూడో సీటుపై కన్నేసిన కాంగ్రెస్**
**● ఒక్క సీటయినా గెలిచేందుకు బిఆర్ఎస్‌కు ఎదురీత తప్పదా**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి అయితే పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రభుత్వం వాయిదా దీంతో తాజాగా రాజ్యసభ ఎన్నికలపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు.తెలంగాణలో రాజ్యసభ స్థానాల ఎన్నికలకు ఇప్పటికే రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మూడు స్థానాలకు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ కు రెండు, బీఆర్ఎస్ కు ఒకటి దక్కాల్సి ఉంది. అయితే, కాంగ్రెస్ మూడు స్థానాలకు పోటీ చేస్తే మొత్తంగా తెలంగాణ రాజకీయమే మారే అవకాశం కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చేలా కాంగ్రెస్ నిర్ణయాలు ఉంటాయనే చర్చ మొదలైంది. తెలంగాణలో పదవీ విరమణ చేయనున్న ముగ్గురు రాజ్యసభ ఎంపీల స్థానంలో కొత్త వారి ఎంపికకు వీలుగా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ప్రస్తుతం సభలో ఉన్న పార్టీల సంఖ్యా బలం ఆధారంగా కాంగ్రెస్ పార్టీకి రెండు స్థానాలను కైవసం చేసుకోవటం ఖాయంగా కనిపిస్తుంది. ఇక బీఆర్ఎస్ ఒక స్థానాన్ని గెలుచుకునే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్ రెండు, బీఆర్ఎస్ ఒక్క స్థానం కోసం పోటీకి సిద్ధమైతే పోలింగ్ అవసరం లేకుండానే దాదాపుగా ఏకగ్రీవానికి ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్ మూడో అభ్యర్థిని బరిలో దించితే మాత్రం లెక్కలు మారిపోనున్నాయి. ప్రస్తుతం సభలో కాంగ్రెస్ కు 64, మిత్రపక్షంగా ఉన్న సీపీఐ 1 సీటు గెలవటంతో వారి బలం 65కు చేరింది. భారత రాష్ట్ర సమితి 39 స్థానాలకు గెలుచుకొని రెండో స్థానంలో ఉంది. బీజేపీ 8, ఎంఐఎం 7 స్థానాల్లో పాగా వేసింది. ప్రస్తుత బలాల ఆధారంగా కాంగ్రెస్ రెండు స్థానాలు గెలుచుకోవటం సులభమే. మూడో స్థానం దక్కాలంటే బీఆర్ఎస్ నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితేనే సాధ్యపడుతుంది. రాజ్యసభ ఎన్నికలకు విప్ వర్తించదు. కానీ, సభ్యుడు పార్టీ ఎన్నికల ఏజెంట్ కు ఓటు చూపించి వేయాల్సి ఉంటుంది. అనర్హత వేటుకు అవకాశం ఉండదు. కొద్ది రోజులుగా గులాబీ పార్టీ నేతలు వరుసగా సీఎం రేవంత్ ను కలుస్తున్నారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో మాజీ సీఎం కేసీఆర్ కు షాక్ ఇచ్చేలా రేవంత్ మూడో అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం ఉందనే చర్చ కాంగ్రెస్ లో పెద్ద ఎత్తున జరుగుతోంది. ద్వితీయ ప్రాధాన్యత ఓటు ఇక్కడ కీలకంగా మారనుంది. ఈ విషయంలో బీఆర్ఎస్ కూడా అప్రమత్తంగా ఉంది. లోక్ సభ ఎన్నికల వేళ పార్టీపై ప్రభావం పడకుండా జాగ్రత్తలను తీసుకునే పనిలో పడింది. పోలింగ్ అనివార్యం అయితే ఎంఐఎం నిర్ణయం మరింత కీలకం కానుంది.ఇక, కాంగ్రెస్ నుంచి రాజ్యసభ రేసులో సీనియర్లు ఉన్నారు. బీసీ కోటాలో సీనియర్ వీ .హన్మంతరావు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయనే కాకుండా గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న జానారెడ్డి, చిన్నారెడ్డి కూడా రేసులో ఉన్నారు.

# భారత్-అమెరికా మిత్రత్వం అత్యంత ఫలవంతం

**● 4 బిలియన్ డాలర్ల విలువైన సాయుధ డ్రోన్‌ల విక్రయానికి అంగీకారం**
**● హెల్‌ఫైర్ క్షిపణులు, ఇతర నిఘా పరికరాలు అందే అవకాశం**



న్యూఢిల్లీ : భారత్‌తో తమ బంధం అత్యంత విజయవంతమైందని అమెరికా తెలిపింది. దాదాపు 4 బిలియన్ డాలర్ల విలువైన సాయుధ డ్రోన్లను న్యూదిల్లీకి విక్రయించేందుకు అంగీకరించినట్లు ఆ దేశ కాంగ్రెస్కు వెల్లడించిన కొద్దిసేపట్లోనే ఈ ప్రకటన వెలువడింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ విలేకర్లతో మాట్లాడుతూ..నేనొక విషయం చెప్పదల్చుకొన్నాను. అమెరికాతో ఫలవంతమైన భాగస్వామ్యాలున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. మా కీలక ప్రయోజనాలను కాపాడుకునేందుకు భారత్తో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం అమెరికా నుంచి వెళుతున్న భారత రాయబారి తరణ్జీత్ సింగ్ సంధుతో మంచి అనుబంధం ఉంది. ఇండో-పసిఫిక్లో శాంతి, సుస్థిరత, స్వేచ్ఛా నౌకాయానాన్ని కాపాడే అంశాల్లో భారత్ పాత్ర కోసం కలిసి పనిచేశాం అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల విదేశాంగ మంత్రులు బ్లింకన్-జైశంకర్ చాలా కీలక అంశాల్లో సమష్టి కృషి చేశారన్నారు. ఇప్పటికే ముఖ్యమైన అంశాలను చర్చించేందుకు తమ మంత్రి పలు మార్లు న్యూదిల్లీని సందర్శించినట్లు వెల్లడించారు. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందన్న అంశంపై భారత్-అమెరికా మధ్య వివాదం నెలకొందని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్ల విక్రయాలను నిలిపేసినట్లు వార్తలొచ్చాయి. అదే సమయంలో బైడెన్ కార్యవర్గం మాత్రం ఈ డ్రోన్ల విక్రయానికి ఆమోదముద్ర వేసి దేశ కాంగ్రెస్కు నోటిఫై చేసింది. ఈ విషయాన్ని ఆ దేశ రక్షణ భద్రత సహకార సంస్థ తెలిపింది. ఈ డ్రోన్లను భారత్కు విక్రయించడం వల్ల అమెరికా విదేశాంగ విధానానికి ఊతం లభిస్తుంది. మన ప్రధాన రక్షణ భాగస్వామి, ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతంలో శాంతి, ఆర్థిక పురోగతికి చాలా కీలకమైన భారత భద్రతను మెరుగుపరుస్తుంది అని ఆ సంస్థ పేర్కొంది. ప్రధాని మోదీ గతేడాది అమెరికాలో పర్యటించినప్పుడు ఈ ఒప్పందం చేసుకున్నారు. దీని కింద వాషింగ్టన్ 31 డ్రోన్లు విక్రయించనుంది. వీటితోపాటు హెల్ఫైర్ క్షిపణులు, ఇతర నిఘా పరికరాలు కూడా భారత్కు అందనున్నాయి.

# తెలంగాణలో జార్ఖండ్ ఎపిసోడ్

**● రాంచి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కాంగ్రెస్ , జెఎంఎం ఎమ్మెల్యేలు**
**● రాష్ట్ర కాంగ్రెస్ కనుసన్నల్లో జార్ఖండ్ శాసనసభ్యులు ● పది రోజులపాటు శామీర్‌పేట రిసార్ట్‌లో మకాం ● బాధ్యత తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : గత కొద్ది రోజులుగా జార్ఖండ్లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడినట్టే కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని రాంచీలోని రాజ్భవన్లో ఆయన ప్రమాణం చేశారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.తనకు మద్దతు ఇస్తున్న శాసన సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం రాజ్భవన్ వద్ద పరేడ్ సైతం నిర్వహించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యాబలం తనకు ఉందని గవర్నర్ సమక్షంలో నిరూపించుకున్నారు. దీనితో ఆయనను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి గవర్నర్ ఆహ్వానించారు.చంపై సోరెన్తో పాటు మిత్రపక్షం రాష్ట్రీయ జనతాదళ్కు చెందిన సత్యానంద్ భోక్తా, కాంగ్రెస్ సభ్యుడు ఆలంగిర్ ఆలం, మరికొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 10 రోజుల్లో శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది.81 అసెంబ్లీ స్థానాలు ఉన్న జార్ఖండ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 41 మంది సభ్యుల బలం అవసరమవుతుంది. జేఎంఎం-30, కాంగ్రెస్-16, రాష్ట్రీయ జనతాళ్కు చెందిన ఒక సభ్యుడు అధికార కూటమికి మద్దతు ఇస్తున్నారు. 47 మంది సభ్యుల బలంతో చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 25 సభ్యుల బలం ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షంలో కొనసాగుతోంది.ఇప్పుడీ 47 మంది శాసనసభ్యులను కాపాడుకునే ప్రయత్నాల్లో ఉంది జార్ఖండ్ ప్రభుత్వం. దీనికోసం వారిని హైదరాబాద్కు పంపించింది. జేఎంఎం సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి చెందిన సుమారు 40 మంది ఎమ్మెల్యేలు గురువారం సాయంత్రం ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక బస్సుల్లో వారిని షామీర్పేట్ రిసార్టుకు తరలించారు.

10 రోజుల పాటు వారంతా ఇక్కడే ఉండబోతున్నారు. జార్ఖండ్ అసెంబ్లీలో బల నిరూపణ రోజున రాంచీకి తరలి వెళ్తారు. కాగా ఈ పనులన్నింటినీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. వారిని రిసార్టుకు తరలించే బాధ్యతలను రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు అప్పగించారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితులైన వ్యక్తులలో రేవంత్ రెడ్డి ఒకరు. అందువల్లనే రాహుల్ గాంధీ చెప్పడంతో ఎమ్మెల్యేలను కాపాడే బాధ్యత రేవంత్ రెడ్డికి అప్పగించినట్లు సమాచారం.

# మాజీ సీఎం అరెస్ట్‌పై విచారణకు సుప్రీం నో

**● ఈడీ అరెస్టులో జోక్యం చేసుకోబోమన్న ధర్మాసనం ● హేమంత్ సోరెన్‌కు 5రోజుల రిమాండ్**



ఝార్ఖండ్ : మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ను అరెస్టు చేయడంపై తాము జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. హేమంత్ సోరెన్ దాఖలు చేసిన పిటిషన్ను కొట్టివేసింది. ఈ విషయంపై ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది.

కాగా, మనీలాండరింగ్ కేసులో హేమంత్ను విచారించిన ఈడీ జనవరి 31న అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తొలుత ఆయన ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. గురువారం ఉదయం దానిపై ధర్మాసనం విచారించాల్సి ఉంది. ఆ సమయంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి తదితరులు వ్యూహం మార్చారు. నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించారు. హైకోర్టులో పిటిషన్ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి వారు తెలిపారు. కుట్రలో భాగంగానే ఈడీ తనను అరెస్టు చేసిందని సోరెన్ తన పిటిషన్లో ఆరోపించారు. రాజీనామా సమర్పణకు రాజ్భవన్కు వెళ్తే అక్కడే అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు.

హేమంత్కు ఐదు రోజుల కస్టడీ

మరోవైపు, హేమంత్ సోరెన్ను 5 రోజుల రిమాండ్కు అప్పగిస్తూ రాంచీలోని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం హేమంత్ను కోర్టు ఎదుట హాజరుపరచిన ఈడీ, ఆయనను 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరింది. 600 కోట్లకు సంబంధించిన భూకుంభకోణం కేసులో హేమంత్ను విచారించాలని వివరించింది. ఈ నేపథ్యంలో హేమంత్కు కోర్టు తొలుత ఒక రోజు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తీర్పును రిజర్వులో ఉంచిన పీఎంఎల్ఏ కోర్టు, మరో 5 రోజులపాటు ఆయనను ఈడీ కస్టడీకి అప్పగిస్తున్నట్లు శుక్రవారం స్పష్టం చేసింది.

# ఝార్ఖండ్ అంశంపై పార్లమెంట్‌లో తీవ్ర చర్చ

**● కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలపై దుమారం ● రాజ్యాంగాన్ని భాజపా ప్రభుత్వం ముక్కలు చేస్తోందన్న ఖర్గే**
**● అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతోందంటూ బిజెపి ఎదురుదాడి**
**● అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధం ● చివరికి సభనుంచి విపక్షాల వాకౌట్**



దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఝార్ఖండ్ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతోంది. శుక్రవారం ఉభయ సభలు ప్రారంభమైన తర్వాత ఇండియా కూటమి నేతలు హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. బిహార్లో నీతీశ్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఝార్ఖండ్ లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా చంపయీ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్ను అరెస్టు చేశారు. రాజ్యాంగాన్ని భాజపా ప్రభుత్వం ముక్కలు చేస్తోంది అని ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోసివుచ్చారు. ఝార్ఖండ్ లో వెలుగుచూసిన భారీ భూ కుంభకోణం కారణంగా ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతోంది. ఇది ఆ పార్టీ వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. మరోవైపు లోక్సభలోనూ ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్రం ధోరణికి నిరసనగా ఉభయ సభల నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటుచేయాలనే డిమాండ్ పెరుగుతుందని గురువారం కాంగ్రెస్ పార్టీ బెంగళూరు గ్రామీణ ఎంపీ డీకే సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయసభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డీకే సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ క్షమాపణలు చెప్పాలని, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్సభలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. మరోవైపు ఉభయ సభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్లోని తన ఛాంబర్లో కేంద్ర మంత్రులతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హోం మంత్రి అమిత్షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్గడ్కరీ, అర్జున్రామ్ మేఘ్వాల్ హాజరయ్యారు.

## అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిథ్యం అవసరం

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం అవసరమని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన వారికి మా మద్దతు తప్పక ఉంటుందని చెప్పారు. బీసీల్లో అత్యంత వెనుకబడి రాజకీయాలకు దూరంగా ఉన్న పెరిక సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో పెరిక సామాజిక వర్గానికి చెందిన సురేష్ లాంటి యువ, బీసీ నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. విద్యావేత్తగా వ్యాపారవేత్తగా, ధార్మిక నేతగా మంచి పేరున్న బీసీ నేత సురేష్కు తమ మద్దతు తప్పక ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమని ప్రకటించారు.

# బిఆర్ఎస్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

**● తూతూ మంత్రమైన విచారణ లోపాయికారి ఒప్పందం అవుతుంది ● టిఆర్ఎస్ కాంగ్రెస్ గతంలో కలిసి పనిచేశాయి ● అన్ని వర్గాల ప్రజలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు ● బిజెపి రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన కిషన్ రెడ్డి ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో ఖమ్మం జిల్లాకు కు చెందిన కాంగ్రెస్ నేతలు అంకిరెడ్డి సుదీర్ రెడ్డి, బొల్లవు సురేందర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ చేరారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడిన కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ డైరీని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అవిష్కరించారు. 2024 నూతన సంవత్సర డైరీని బీజేపీ పార్టీ పీఆర్ఓ పరమేశ్వర్ కిషన్ రెడ్డి కి అందచేయడంతో డైరీ ని అవిష్కరించారు. ఖమ్మం జిల్లాలో అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న సుధీర్ రెడ్డి వారి మద్దతుదారులతో కలిసి బీజేపీలో చేరారు. ఫిబ్రవరి నెలలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీజేపీలో చేరికల కార్యక్రమాలు ఉంటాయి. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో యువకులు, రైతులు, రైతు కూలీలు, మహిళలను పార్టీలో చేర్పించాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా బీజేపీకి చెందిన ప్రతి నాయకుడు 24 గంటల పాటు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీలో చేరేందుకు ఆహ్వానిస్తారు.తెలంగాణలో పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన చూశాం అంతకుముందు అనేక సంవత్సరాలు, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని చూస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ను ఓడించాలనే పట్టుదలతో ప్రజలు తీర్పునిచ్చారు. అంతేకాని, కాంగ్రెస్ ను గెలిపించాలని కాదని, కాంగ్రెస్ పాలనలో సమస్యలు పరిష్కారమవుతాయనే విశ్వాసం ప్రజలకు లేదన్నారు.అధికారంలోకి రాకముందు కేసీఆర్ కుటుంబం అవినీతి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిపై ఊరిఊరికి వెళ్లి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతామని ప్రచారం చేశారు. కాని అధికారంలోకి వచ్చాక తూతూ మంత్రంగా దూప్ ఫైటింగ్ చేస్తున్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములకు సంబంధించి అక్రమ లావాదేవీలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. వాటిపై సమగ్ర విచారణ జరపాల్సి ఉంది. కాని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు విచారణ జరిపలేదన్నారు. కాంగ్రెస్ పార్టీది అవినీతి, అక్రమాల చరిత్ర. అందుకే, దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బహిష్కరించేందుకు సిద్ధమయ్యారని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు సాధిస్తుందన్నారు.తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లినా.. మోదీ మంత్రమే వినబడుతోంది. నరేంద్ర మోదీ గారికి మద్దతుగా నిలుస్తున్నారు.దేశ గౌరవం, అభివృద్ధి, ప్రజల భవిష్యత్ కోసం ఆలోచించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోదీ గారికి మద్దతు తెలపాలని కోరుతున్నాను.తెలంగాణలో సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, గ్రామస్థాయిలోని రైతులు, రైతు కూలీలు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు దేశం కోసం బీజేపీలో చేరాల్సి అవసరం ఉందన్నారు.ఫిబ్రవరి నెలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలను కలుస్తారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేరాలని కోరారు.తెలంగాణ ప్రజల భవిష్యత్తును తాకట్టుపెట్టింది బీఆర్ఎస్ పార్టీ,రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల అవసరం ప్రజలకు లేదన్నారు. ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కోరారు..కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సమదూరంలో ఉంటూ.. ఆ పార్టీల అక్రమాల చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ తెలంగాణ ప్రజలను సంఘటితం చేస్తామన్నారు.బీజేపీకి ఏ పార్టీతో సంబంధం లేదు.. తెలంగాణ సమాజంతో, దేశ ప్రజలతోనే బీజేపీ ఉంటుందని, కాంగ్రెస్ పార్టీతో కలిసిన చరిత్ర బీఆర్ఎస్ ది. బీజేపీ ఏనాడూ కాంగ్రెస్ తో కలవలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని దోపిడీ చేశాయని, అవినీతి, కుటుంబ పార్టీలతో ఏనాడు కూడా బీజేపీ కలవడానికి సిద్ధంగా లేదన్నారు.

## ఏపీ గవర్నర్‌కు శారదాపీఠం అభినందనలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి శుక్రవారం విజయవాడలో రాజ్ భవన్ ను సందర్శించారు. గవర్నరు అబ్దుల్ నజీర్‌ను కలిసారు. ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న విశాఖ శారదాపీఠం వార్షిక మహోత్స వాలకు రావాలని ఆహ్వానించారు. ఈమేరకు ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో అయోధ్య రామ మందిరానికి అనుకూలంగా గతంలో తీర్పునిచ్చిన న్యాయ మూర్తుల్లో ఒకరైన అబ్దుల్ నజీర్‌ను అభినందించారు. శతాబ్దాల నాటి కల సాకారం కావడంలో గవర్నరు పాత్ర ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.

సుప్రీంకోర్టు వేదికగా వచ్చిన చారిత్రాత్మక తీర్పుల్లో అయోధ్య ఒకటని, అప్పటి నిర్ణయాన్ని భారతావని ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. అయోధ్య వివాద సమయంలో సుప్రీంకోర్టు వేదికగా చోటుచేసుకున్న అనేక పరిణామాలను స్వాత్మానందేంద్రకు గవర్నర్ వివరించారు.

## వైసీపీలోకి విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల వేళ టీడీపీకి మరో షాక్ తగిలింది. చంద్రబాబు విధానాలు నచ్చకపోవడంతో వైఎస్సార్సీపీలోకి టీడీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సమక్షంలో టీడీపీ నేత, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ వైఎస్సార్సీపీలోకి చేరా రు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపీ కేశినేని నాని హాజరయ్యారు.

# మోడీని నిలదీసే దమ్ము లేదా

**మనకు పోలవరం అవసరంలేదా? రాజధాని అవసరంలేదా?**

**మూకుమ్మడి రాజీనామాలు చేసుంటే మనకు ప్రత్యేక హోదా వచ్చేది కాదా?**

**రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద ధర్నా**

**ప్రత్యేక హోదాపై చంద్రబాబు, జగన్ ప్రసంగాలను మీడియాకు వినిపించిన షర్మిల**




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాపై రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేకహోదాపై నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు, విపక్షనేతగా ఉన్న జగన్ ఏమని అన్నారో, వారి ప్రసంగాల తాలూకు క్లిప్పింగ్స్ ను అందరికీ వినిపించారు. హోదా ఐదేళ్లు కాదు, పదేళ్లు ఇవ్వాలని చంద్రబాబు పేర్కొనగా, 25కి 25 ఎంపీలను గెలిపిస్తే హోదా ఎలా ఇవ్వరో చూస్తామని జగన్ ఆవేశంగా ప్రసంగించడం ఆ క్లిప్పింగ్స్ లో ఉంది. అనంతరం షర్మిల తన ప్రసంగం కొనసాగించారు. రాష్ట్ర విభజన తర్వాత మొదట ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు అయినా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న జగనన్న అయినా ప్రత్యేకహోదాపై మీరిచ్చిన మాట తప్పితే ఏపీ ప్రజలకు ద్రోహం చేసినట్టా, కాదా? దీనికి మీరిద్దరూ సమాధానం చెప్పాలి.

బీజేపీ ఆంధ్ర రాష్ట్రాన్ని మరీ హీనంగా చూస్తోంది. ఏపీ ప్రజలను కనీసం మనుషుల్లా కాకుండా, పురుగుల్లా చూస్తున్నప్పటికీ రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు బీజేపీకి గులాంగిరీ చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మోదీకి బానిసగా మార్చేశారు. బీజేపీ మనకు ఏమైనా మేలు చేసి ఉంటే, మీరు ఆ పార్టీకి గులాంగిరీ చేసినా ప్రజలు ఏమీ అనుకునేవారు కాదు. మనకు పోలవరం అవసరంలేదా? రాజధాని అవసరంలేదా? పోలవరం ఇవ్వకపోయినా, రాజధాని ఇవ్వకపోయినా మీరెందుకు బానిసలుగా ఉంటున్నారు? ప్రత్యేక హోదా అనేది సంజీవని వంటిదని ఈ నాయకులే చెప్పారు. ప్రత్యేకహోదా కోసం పెద్ద పెద్ద ఉద్యమాలు చేశారు, పెద్ద పెద్ద దీక్షలు చేశారు, ఒక్కొక్కరు పెద్ద పెద్ద మీటింగులు పెట్టారు. ప్రత్యేక హోదా వల్ల ఎంత అభివృద్ధి జరుగుతుందో ఈ నాయకులకు తెలియక కాదు. వీళ్లకు బాగా తెలుసు. ప్రత్యేక హోదా వల్ల ఉత్తరాఖండ్ లో 2 వేల పరిశ్రమలు వచ్చాయి.

హిమాచల్ ప్రదేశ్ లో 10 వేల పరిశ్రమలు వచ్చాయి. పరిశ్రమలు రావడం వల్ల మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది, మన బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కానీ ఇవాళ ఎంపీలందరూ ప్రత్యేక హోదా ఊసే లేకుండా ప్రతి అంశంలోనూ బీజేపీకే ఎందుకు మద్దతు ఇస్తున్నారో, మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో, ఎందుకు బీజేపీకి ఇంతగా అమ్ముడుపోయారో, బీజేపీకి ఎందుకింత బానిసలుగా తయారయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబుకు ఐదేళ్లు అధికారం ఇచ్చారు, జగనన్నకు ఐదేళ్లు అధికారం ఇచ్చారు. ఇక మీరు అధికారంలో ఉన్నప్పుడు కూడా నిలదీయకపోతే ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, కడప స్టీల్ ప్లాంట్, పోర్టు తెచ్చుకోకపోతే ఇంకెప్పుడు అడుగుతారు? దీనికి సమాధానం చెప్పాలి. 25 మంది ఎంపీలు ఉన్నారు. ఒక్కసారైనా మూకుమ్మడి రాజీనామాలు చేసుంటే మనకు ప్రత్యేక హోదా వచ్చేది కాదా? ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేశారా? ప్రజల కోసం కొట్లాడాలి అని ఒక్కసారైనా అనుకున్నారా? మోదీని కనీసం ప్రశ్నించారా? ఆ దమ్ము కూడా మీకు లేకపోయింది. ఇవాళ మోదీ రాష్ట్రాన్ని అతి హీనంగా చూస్తున్నారు. రూ.46 లక్షల కోట్ల బడ్జెట్ ప్రకటించారు.అందులో మోడీ ఏపీకి ఏం కేటాయించారు? రాష్ట్రానికి మోడీ ఏం చేయనప్పుడు ఆయనకు మీరు ఎందుకు గులాంగిరీ చేస్తున్నారో చెప్పాలి అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.



## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చిన నారా భువనేశ్వరి

ఆత్మకూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర లో భాగంగా శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. చంద్రబాబు అరెస్టు తట్టుకోలేక అల్లిపురంలో గుండెపోటుతో మృతిచెందిన టీడీపీ కార్యకర్త కముజుల ఆంజనేయరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం చెక్కును అందజేశారు.

## ఫిబ్రవరి 9న విశాఖలో నేషనల్ స్కిల్స్ కాన్‌క్లేవ్

**ఫ్లయర్‌ను ఆవిష్కరించిన మంత్రి బుగ్గన**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 9న విశాఖ వేదికగా 'నేషనల్ స్కిల్ కాన్క్లేవ్' నిర్వహిస్తున్నట్లు ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేందర్రాథ్ వెల్లడించారు. అందులో భాగంగా ఆ సమావేశానికి సంబంధించిన వివరాలను తెలిపే 'ఫ్లయర్'ను ఆయన శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. పరిశ్రమలకు నైపుణ్య మానవవనరులను అందించడమే లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటైన స్కిల్ ఎకో సిస్టంను ఈ సమావేశం ద్వారా జాతీయ స్థాయిలో మరింతగా చాటనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నైపుణ్య,శిక్షణకు నాంది పలుకుతూ అర్థవంతమైన చర్చలు, వ్యూహాత్మక ప్రణాళిక, అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యం లక్ష్యంగా నిర్వహించే ఈ నైపుణ్య సమ్మేళనంలో వివిధ విభాగాలలో నైపుణ్యాలు కలిగినటువంటి ఐటీ నిపుణులు, పారిశ్రామికవేత్తలు , ఐఏఎస్ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని మరింతగా ప్రోత్సహించి నైపుణ్యంలోని అంతరాలను అధిగమించేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి యువత ప్రభావితం చెందేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి తోడ్పడే విధానాలపై నిర్మాణాత్మక చర్చా కార్యక్రమాలు జరగనున్నట్లు మంత్రి బుగ్గన రాజేందర్రాథ్ అన్నారు. ఇండస్ట్రీ 4.0 అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ ను సన్నద్ధం చేస్తున్నామన్నారు.సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ అభ్యాసాలు అనుసరిస్తూ అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిగా యువతీయువకులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ విధానమన్నారు. ఏపీఎస్ఎస్డీసీ, ఏపీఏసీ కలిసి నిర్వహిస్తున్న ఈ నేషనల్ స్కిల్ కాన్క్లేవ్ లో గత ఐదేళ్లలో ప్రభుత్వం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమలకు కావలసిన డిమాండ్ ఉన్న కోర్సులు, అకడమిక్, పరిశ్రమల మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ ను తగ్గించడంపై ప్రధానంగా చర్చలు ఉంటాయని ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నేషనల్ స్కిల్ కాన్క్లేవ్ నిర్వహిస్తే యువతీ యువకులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఫ్లయర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ, సీఈవో డాక్టర్ వినోద్ కుమార్, ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య, సీడాప్ సీఈవో ఎం.కే.వి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు
# కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి గల గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటికి ఇబ్బంది కలగకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆదేశించారు. బీశుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన కరువు, విపత్తుల నిర్వహణపై తదనంతర చర్యలపై అధికారులతో సమీక్షించారు. ముందుగా రానున్న వేసవి దృష్ట్యా రాష్ట్రంలో తాగునీటికి ఇబ్బంది ఉండే గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభి వృద్ధి శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ రక్షిత మంచినీటి పథకాలు,ఇతర తాగునీటి సోర్సులన్నిటినీ పూర్తిగా అందుబాటులో ఉంచుకుని వేసవిలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది కలగకాండా ఉండేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా తీవ్రపాంత మండలాల్లోని గ్రామాలు, గిరిజన మారుమూల ప్రాంతాల్లోని ఆవాసాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.

గత మిచాంగ్ తుఫానుకు దెబ్బతిన్న పంచాయితీరాజ్, ఆర్ అండ్బి తదితర రహదారుల మరమ్మత్తు పనులను వేగవంతంగా చేపట్టేందుకు కేంద్రం నుండి రావాల్సిన కరువు సహాయ నిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మిచాంగ్ తుఫాన్ తదనంతరం ఎక్కడైనా పశువులకు దాణా కొరత ఉందా అని సిఎస్ జవహర్ రెడ్డి ఆరా తీయగా ప్రస్తుతం రాష్ట్రంలో దాణా కొరత లేదని వర్చువల్ గా పాల్గొన్న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. అదే విధంగా మిచాంగ్ తుఫానులో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇతర పరిహారానికి సంబంధించి కేంద్రం నుండి ఈనెలలో నిధులు వచ్చే అవకాశం ఉందని సిఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రభావిత మండలాలు సహా ఇతర ప్రాంతాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద తగిన ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పిఆర్ అండ్ ఆర్డీ అధికారులను ఆదేశించారు. కలక్టర్లు,డ్వామా పిడిలు జిల్లాల్లో ఇందుకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇంకా ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ,కరువు అనంతర చర్యలకు సంబంధించి వివిధ అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ,విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్,పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ కమీషనర్ శేఖర్ బాబు, ఆర్డబ్ల్యుఎస్ ఇఎన్సి ఆర్ వి.కృష్ణారెడ్డిలు వర్చువల్ గా పాల్గొన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కూర్మనాధ్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాది మహిళా పక్షపాత ప్రభుత్వం



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని, తల్లి కడుపులోని బిడ్డ నుండి వృద్ధురాలి వరకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుతోందని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. శుక్రవారం నల్లజర్లలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నందు జరిగిన మండల స్థాయి వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో 1621 డ్వాక్రా గ్రూపులకు 16208 మంది డ్వాక్రా మహిళలకు 15 కోట్ల 38 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం మహిళల మధ్యలోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోకి డ్వాక్రా మహిళలతో కలిసి పాలాభిషేకం చేసారు.

ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... మహిళ సాధికారిత ఒక జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం మహిళలను నమ్మించే మాటలు చెప్పి మోసం చేసిందని, మీ బంగారాన్ని, మీ డ్వాక్రా రుణాలను రద్దు చేసి ఇస్తామని చెప్పి రుణాలు మాఫీ చెయ్యక పోగా తిరిగి వారికే నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు దఫాలుగా రుణ మాఫీ చేశారన్నారు. అలాగే ప్రతీ మహిళను వారి కాళ్లపై వారిని నిలబెట్టేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అమ్మ ఒడి దగ్గర నుంచి మొదలు పెడితే ప్రజలకు అనేక పథకాలు తీసుకువచ్చామన్నారు. జగనన్న పరిపాలనా కాలంలో రెండేళ్లు కరోనాతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఎక్కడా సంక్షేమం ఆగకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. దేశంలో ఎక్కడా, ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయటం లేదని తెలిపారు. బ్యాంకులకు నగదు కట్టలేక ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ఆడపడుచులకు పుట్టింటి కానుకగా 31 లక్షల మందికి ఇల్లు పట్టాలు మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు. విద్య, వైద్య రంగంలో ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఏపీని ఆదర్శంగా తీసుకుని అనేక రాష్ట్రాలు పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని హోంమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## 3, 4 తేదీల్లో ప్రకృతి వ్యవసాయంపై అంతర్జాతీయ బృందం పర్యటన

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏ పీ సీ ఎన్ ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) పేరుతో రైతు సాధికార సంస్థ ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు మరో అంతర్జాతీయ ప్రతినిధి బృందం ఈ నెల 3,4 వ తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనుంది. అంతర్జాతీయ స్థాయిలో అటవీ, వ్యవసాయ పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, జీవనోపాదుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణంలో మార్పు అనుసరణ, తీవ్రతను తగ్గించడం తదితర రంగాలలో పనిచేసే బీఎంజెడ్, కే ఎఫ్ డబ్ల్యు, జీ ఐ జెడ్ సంస్థల ప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొంటారు. సీనియర్ పాలసీ అడ్వైసర్ క్రిస్టోఫ్ వాన్ స్టెచో, సీనియర్ పాలసీ ఆఫీసర్ అలెగ్జాండర్ లింగెంతాల్ల తో పాటు, కే ఎఫ్ డబ్ల్యు కంట్రీ మేనేజర్ జోష్కా గ్రేవ్, సీనియర్ సెక్టార్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్, ఎన్విరాన్మెంట్, క్లైమేట్ చేంజ్ అండ్ బయోడైవర్సిటీ విభాగం క్లస్టర్ కోఆర్డినేటర్ మొహమ్మద్ ఎల్-ఖవాద్, న్యాచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్, ఆగ్రో ఎకాలజీ డైరెక్టర్ రాజీవ్ అహల్, ప్రాజెక్ట్ హెడ్ ఫర్ ఆగ్రో ఎకాలజి ట్రాన్స్ఫర్మేషన్ ప్రాసెస్ యూటె రిక్మాన్ లు ఈ పర్యటన బృందంలో ఉంటారు.

ఈ బృందం ఇండో జర్మన్ డెవలప్మెంట్ కో ఆపరేషన్ ఫ్రేమ్ వర్క్ లో భాగంగా అటవీ, వ్యవసాయ పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, జీవనోపాదుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణంలో మార్పు తదితర రంగాలలో ఆంధ్ర ప్రదేశ్ లో అమలులో ఉన్న ప్రాజెక్టు లు, ప్రణాళిక దశలో ఉన్న కార్యక్రమాలను పరిశీలించి అర్థం చేసుకోవడానికి పర్యటించనుంది. ప్రకృతికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దిశగా ఆంధ్ర ప్రదేశ్ లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకుగాను ఈ బృందం 3 వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లాలోని బత్తలపల్లి మండలం రాఘవం పల్లి గ్రామంలోని ఆదర్శ రైతుల వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తారు. ఆ తర్వాత ఏ పీ సీ ఎన్ ఎఫ్ ప్రాజెక్టు సిబ్బంది, గ్రామ ఐక్య, మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చిస్తారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు బయలుదేరి పులివెందుల వెళతారు. 3 వ తేదీ సాయంత్రం పులివెందులలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రోఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ ను సందర్శిస్తారు.

## నిజస్వరూపం బయటపెట్టుకున్న కాంగ్రెస్

- రేవంత్ హామీ ప్రకారం నిన్న గ్రూప్-1
- నోటిఫికేషన్ రాకపోవడంపై స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ యువతను మోసం చే సింద ని.. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ నిరుద్యోగ యువతకోసం కోసం గ్రూప్-1 నోటిఫికేషన్ వేస్తామని.. అట్టహాసంగా వార్తాపత్రికల మొదటిపేజీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది కదా.. మరి నిన్ననే ఒకటో తేది. ఇది ఫిబ్రవరి నెలే. ఎన్నికల సమయంలో ఇచ్చిన సమయం దాటిపోయింది. మరి ఇంతవరకైతే నోటిఫికేషన్ రాలేదు అని కేంద్రమంత్రి గుర్తు చేశారు. హామీలు ఇచ్చి మోసం చేసే ఘనచరిత్ర కలిగిన.. కాంగ్రెస్ పార్టీ మరోసారి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టింది. నమ్మి ఓటేసిన తెలంగాణ యువతను నిట్టనిలువునా మోసం చేసింది. యువతను మోసం చేసినట్లే ఇతర వాగ్దానాలనూ వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం జరుగుతోంది అని కిషన్ రెడ్డి అన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించిన**


**సి.ఇ.ఓ. ముకేశ్ కుమార్ మీనా**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధత, ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు ప్రకటన, నోటిఫికేషన్ జారీకి ఎక్కువ సమయం లేదని ఈ లోపే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబందించిన తాజా మార్గదర్శకాలను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించడం జరిగిందని, వాటిపై జిల్లా ఎన్నికల అధికారులు సమగ్ర అవగాహను పెంపొందించుకుని తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా ఉన్న సమస్యాత్మమైన పోలింగ్ స్టేషన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సునిశితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లలతో పాటు 1,200 మంది ఓటర్ల పైబడిన ఉన్న పోలింగ్ స్టేషన్లకు తప్పని సరిగా వెబ్ టెలీకాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ వెబ్ కాస్టింగ్ కు సంబంధించి తాత్కాలిక నివేదిను తమకు వెంటనే పంపాలన్నారు.

ప్రతి జిల్లాలోనూ కనీసం 50 శాతం పోలింగ్ స్టేషన్లు వెబ్ టెలీకాస్టింగ్ లో కవర్ అవ్వాలని, ఈ వెబ్ టెలీ కాస్టింగ్ అనేది పోలింగ్ స్టేషన్ కే పరి మితం కాకుండా చుట్టు ప్రక్కల పరిసరాలను కూడా కవర్ అయ్యేలా ఏర్పా ట్లు చేయాలన్నారు. ప్రాంతాల వారీగా వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లో మ్యాపింగ్ పనులను కూడా సత్వరమే పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, కనీస మౌలిక వసతుల కల్పన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దివ్యాంగులు, వయో వృద్ధులైన ఓటర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వీరికి అవసరమైన ర్యాంపుల నిర్మాణ పనులు ఈ నెల 5 వ తేదీ కల్లా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులనే తప్పని సరిగా నియమించాలని, మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి జిల్లాకు సంబందించిన జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక ముసాయిదా ప్రతిని వచ్చే సోమవారాని కల్లా తమ కార్యాలయానికి పంపాలని సూచించారు.

ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీల సమన్వయంతో అక్రమ నగదు, లిక్కరు ఇతర సామాగ్రి రవాణాపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, కేవలం రాష్ట్ర సరిహద్దుల్లోనే కాకుండా జిల్లాల్లో జరుగుచున్న అక్రమ కార్యకపాలపై నిఘా ఉంచాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను తమకు సకాలంలో పంపాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవో పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, డిప్యూటీ సీఈవో లు ఎస్.మల్లిబాబు, కే. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# మానవుడి మెదడులో
# చిప్ ఇన్‌సెర్ట్

## మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు ఉపయుక్తం
## పక్షవాతం తరహా వ్యాధులను నివారించేలా సాహసోపేత ప్రయత్నం

**టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతోంది. భవిష్యత్తు అంతా కూడా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దే అని నిపుణులు పేర్కొంటున్న తరుణంలో ఇప్పుడు మరోసంచలనాత్మక సాంకేతికత అభివృద్ధి చెందుతుంది. అదే మనిషి మెదడులో చిప్‌ను అమర్చడం. గతకొంత కాలంగా దీనిపై ప్రయోగాలు జరుగుతున్నాయి. తాజాగా దీనిలో మొదటి అడుగు విజయవంతమయింది.ప్రపంచ ధనవంతుడు ఎలాన్ మస్క్ ఈ ప్రయోగంలో సక్సెస్ అయినట్లు ప్రకటించారు. నేరుగా మనుషులమెదడులోకి చిప్‌ని ప్రవేశపెట్టే ప్రయోగాలకు టెస్లా అధినేత ఇలాన్ మస్క్‌కు అనుమతిలభించిన సంగతి తెలిసిందే. మరిన్ని వివరాలలోకి వెళితే.....**

మనిషి మెదడును నేరుగా కంప్యూటర్లతో లింక్ చేయడమే ఈ ప్రయోగంఉద్దేశం. అమెరికా ప్రభుత్వ ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ నుంచి ఈ అనుమతి లభించడంతోఈ సరికొత్త ఆవిష్కరణకు నాందిపలికింది ఇలాన్ మస్క్ స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్.తొలుత కోతుల మెదడులో ఈ చిప్ అమర్చి ప్రయోగాలు చేయగా, అవి సత్ఫలితాలు ఇవ్వడంతో మానవులపైప్రయోగాలకు సిద్ధమయ్యింది. ఈ నేపథ్యంలో ఓ రోగి బ్రెయిన్‌లో న్యూరాలింక్ తొలిసారిగావైర్‌లెస్ బ్రెయిన్ చిప్‌ని అమర్చింది.మస్క్‌కు చెందినన్యూరోటెక్నాలజీ స్టార్టప్ అయిన న్యూరాలింక్ మనిషి మెదడులో చిప్‌ను అమర్చే ప్రక్రియనుసక్సెస్ చేసింది. మానవ మెదడు- కంప్యూటర్‌ల మధ్య ప్రత్యక్ష కమ్యూనికేషన్‌ను స్థాపించడంలోకీలక అడుగు పడిందని, ప్రయోగంలో ఆశించిన ఫలితాలు వస్తున్నాయని, చిప్ అమర్చిన వ్యక్తివేగంగా కోలుకుంటున్నట్లు మస్క్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు. ఇది ఎలా పనిచేస్తుందంటే.. న్యూరాలింక్ అభివృద్ధి చేసిన 'బ్రెయిన్-కంప్యూటర్ఇంటర్‌ఫేస్ 'లో 8 మిల్లీ మీటర్ల వ్యాసం కలిగిన ఎన్1అనే చిప్‌ను మెదడులో అమర్చుతారు.ఆ చిప్‌కు వెంట్రుకతో పోలిస్తే 20 వ వంతు మందం మాత్రమే ఉండే సన్నని ఎలక్ట్రోడ్లు ఉంటాయి.మనిషి పుర్రెలోని చిన్న భాగాన్ని తొలగించి ఈ చిప్‌ను అమర్చుతారు. చిప్‌ను అమర్చాక,దానికి ఉన్నటువంటి సన్నటి ఎలక్ట్రోడ్లను మెదడులోకి చొప్పిస్తారు. ఒక్కో చిప్‌లో 3 వేలకుపైగా ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వీటిని మెదడులోని ముఖ్యమైన భాగాలకు దగ్గరగా ఉంచుతారు. ఈఎలక్ట్రోడ్లు మెత్తగా ఎటువైపు అంటే అటు వంగేలా ఉంటాయి. ఇవి మెదడులోని న్యూరాన్లకు వస్తున్నటువంటిసందేశాలను గుర్తించి డేటాను చిప్‌కు పంపిస్తాయి. అలాగే, మెదడునుంచి విద్యుత్ సంకేతాలను పంపడం, రిసీవ్ చేసుకోవడం, ప్రేరేపించడం వంటి పనులు చేస్తుంది,వాటిని కంప్యూటర్లు విశ్లేషించగలిగే అల్గోరిథమ్‌లుగా మార్చి డేటాను అందిస్తుందని శాస్త్రవేత్తలుతెలిపారు. ఒక్కో చిప్‌లోని ఎలక్ట్రోడ్లు వెయ్యి న్యూరాన్ల చర్యలను పరిశీలిస్తాయని,అలాగే, ఒక వ్యక్తిలోకి 10 చిప్‌లను ప్రవేశపెట్టొచ్చని న్యూరాలింక్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గత ఏడాది మేలో,అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్టేషన్ మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌కు క్లినికల్ట్రయల్స్ నిర్వహించడానికి న్యూరాలింక్‌కు అనుమతిని మంజూరు చేసింది. న్యూరాలింక్ ఇప్పటికేతమ ఎలక్ట్రానిక్ చిప్‌లను విజయవంతంగా పందులు, కోతుల మెదడులలో అమర్చింది. ఈ చిప్ సాయంతోఒక కోతి పాంగ్ అనే వీడియో గేమ్‌ను కూడా ఆడింది. న్యూరాలింక్సంస్థను ఎలాన్ మస్క్ 2017లో స్థాపించారు. పక్షవాతం, మూర్ఛ, పార్కిన్సన్స్ వ్యాధి వంటివాటికి చికిత్స చేయడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని నిపుణులు పేర్కొన్నారు. ఇంతకుముందు2022లో ఆస్ట్రేలియాకు సింక్రాన్ అనే సంస్థ అమెరికా రోగికి ఇలాంటి చిప్‌ను అమర్చింది,అయితే ఆ వ్యక్తి పుర్రెకు ఎలాంటి కోత లేకుండా చిప్‌ను అమర్చినట్లు కంపెనీ పేర్కొంది.



## మెదడులో చిప్‌అమర్చేది ఇలా..

పుర్రెలో చిన్నభాగాన్ని తొలగించి అక్కడ ఎన్1 సాధనాన్ని అమరుస్తారు. ఈ చిప్‌నకు ఉండే సన్నటి ఎలక్ట్రోడ్లనుమెదడులోకి చొప్పిస్తారు. ఒక చిప్‌లో మూడువేలకుపైగా ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వాటిని మెదడులోనిముఖ్యమైన భాగాలకు చేరువగా ప్రవేశపెడతారు. అవి సుతిమెత్తగా ఎటుపడితే అటు వంగేలా ఉంటాయి.అందువల్ల సమీపంలోని కణజాలానికి నష్టం ఉండదు.చిప్‌ను సురక్షితంగా,అత్యంత కచ్చితత్వంతో, చిన్నపాటి సర్జరీతో నేరుగా అమర్చేందుకు ప్రత్యేకంగా ఒక రోబోను'న్యూరాలింక్' అభివృద్ధి చేసింది. చిప్‌లోని బ్యాటరీవైర్‌లెస్ పద్ధతిలో ఛార్జి అవుతుంది. అందువల్ల దీన్ని ధరించినవారు సాధారణంగానే కనిపిస్తారు.కంటికి చేసేలేసిక్ సర్జరీ తరహాలో భవిష్యత్‌లో చాలా సులువుగా, తక్కువ ఖర్చుతో బీసీఐ(బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్ ఫేస్ చిప్)లను అమర్చే స్థాయికి పరిజ్ఞానాన్ని ఆధునికీకరించాలనిమస్క్ భావిస్తున్నారు.ఈ సాధనాన్నిమెదడుకు దూరంగా పెడితే సంకేతాలను కచ్చితత్వంతో గుర్తించడం సాధ్యం కాదు. అందువల్లే పుర్రెలోఅమర్చాల్సి వస్తోంది.పనిచేసేది ఇలా.. ఎలక్ట్రోడ్లు..మెదడులోని న్యూరాన్ల మధ్య ప్రసారమవుతున్న సందేశాలను గుర్తించి ఎన్1 చిప్‌కు పంపుతాయి.ఒక చిప్‌లోని ఎలక్ట్రోడ్లు వెయ్యి న్యూరాన్ల చర్యలను పరిశీలిస్తాయి. మొత్తం మీద ఒకవ్యక్తిలోకి 10 చిప్‌లను ప్రవేశపెట్టొచ్చు.ఇన్‌స్టాల్‌అయ్యాక ఈ బీసీఐ.. మెదడు నుంచి విద్యుత్ సంకేతాలను పంపడం, అందుకోవడం, ప్రేరేపించడంవంటివి చేస్తుంది. వాటిని కంప్యూటర్లు విశ్లేషించగలిగే అల్గోరిథమ్‌లుగా మారుస్తుంది.

సేకరణ శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్


## పక్షవాతానికి గురైన వ్యక్తిలో కదలిక




2020లో డైవింగ్ ప్రమాదంలో వెన్నుపూసలను దెబ్బతిన్న కీత్ థామస్, క్వాడ్రిప్లెజిక్ అయ్యాడు. కానీ నార్త్‌వెల్ హెల్త్ యొక్క ఫెయిన్‌స్టెయిన్ ఇన్‌స్టిట్యూట్‌లలో శాస్త్రవేత్తలు చేసిన మార్గదర్శక కృషికి ధన్యవాదాలు తెలిపాడు నార్త్‌వెల్ హెల్త్ వివరించినట్లుగా, వినూత్నమైన "డబుల్ న్యూరల్ బైపాస్" విధానంతో ఈ పురోగతి సాధ్యమైంది. మొదట, సర్జన్లు థామస్ మెదడులో మైక్రోచిప్‌లను అమర్చారు, ఇవి చేతిలో కదలిక మరియు స్పర్శ అనుభూతిని నియంత్రించగలవు. చిప్ ఇంటర్‌ఫేస్‌లు ఏఐ అల్గారిథమ్‌లు "అతని శరీరం మరియు వెన్నుపాముతో అతని మెదడును తిరిగి లింక్ చేస్తాయి" థామస్ ఆలోచనలను వివరించడం మరియు వాటిని చర్యలుగా అనువదిస్తుంది.థామస్ తన చేతిని కదిలించడం గురించి ఆలోచించినప్పుడు, మెదడు చిప్ నుండి సంకేతాలు కదలికను ప్రేరేపించడానికి అతని వెన్నెముక మరియు చేయి కండరాలపై ఎలక్ట్రోడ్ ప్యాచ్‌ల సమితిని సక్రియం చేస్తాయి. అతని వేళ్లపై ఉన్న చిన్న సెన్సార్లు, అదే సమయంలో, అనుభూతిని మళ్లీ సృష్టించడానికి అతని మెదడుకు టచ్ సమాచారాన్ని పంపుతాయి. ఇది అతని వెన్నెముక గాయాన్ని దాటవేసే ద్వి దిశాత్మక మైండ్-మెషిన్ లింక్. ఇంప్లాంట్లు పొందిన నాలుగు నెలల్లోనే, థామస్ తన చేతి బలాన్ని రెట్టింపు కంటే ఎక్కువ పెంచుకున్నాడు. మరియు ఇది కేవలం ప్రారంభం మాత్రమే- బైపాస్‌ని పదే పదే ఉపయోగించడం వల్ల కాలక్రమేణా శాశ్వత సహజ పునరుద్ధరణను ప్రోత్సహిస్తుందని పరిశోధకులు విశ్వసిస్తున్నారు. మెదడు, శరీరం మరియు వెన్నుపాము మరచిపోయిన కమ్యూనికేషన్ మార్గాలను తిరిగి తెలుసుకోవచ్చు. "ఇది గేమ్-ఛేంజర్" అని ప్రధాన పరిశోధకుడు చాడ్ బౌటన్ నార్త్‌వెల్ హెల్త్ ప్రచురించిన కథనంలో తెలిపారు. "ఒక రోజు పక్షవాతం ఉన్నవారికి పూర్తి, స్వతంత్ర జీవితాలను జీవించే సామర్థ్యాన్ని అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.

## కలిగే ప్రయోజనాలు

న్యూరాలింక్‌బీసీఐ చిప్ .. మానవులు, కంప్యూటర్ల అనుసంధానానికి బాటలు వేస్తుంది. ఆలోచనశక్తి ద్వారా..తాకాల్సిన అవసరం లేకుండానే స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లను ఆపరేట్ చేసేందుకు ఇది సాయపడుతుందని ఆ సంస్థ చెబుతోంది. భవిష్యత్‌లోఈ సాధనంతో ఎన్నో అద్భుతాలను సాధించొచ్చని పేర్కొంది. నాడీ సమస్యలు,వెన్నుపూసకు గాయాలు, పక్షవాతం వంటి వాటివల్ల కాళ్లు, చేతులు పూర్తిగా లేదా పాక్షికంగాచచ్చుబడ్డ రోగుల్లో స్పర్శ, కదలికలను మెరుగుపరిచే వీలుంది. వీరు సులువుగా ఉపకరణాలనుఉపయోగించగలుగుతారు. దీర్ఘకాలంలో వీరి అవయవాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వీలుంది.డిమెన్షియా,అల్జీమర్స్, పార్కిన్‌సన్స్ వ్యాధి, మానసిక సమస్యల చికిత్స కోసం వాడొచ్చు.ఆలోచన శక్తిసాయంతో టెక్స్ట్ లేదా స్వర సందేశాలతో కమ్యూనికేషన్ సాగించడానికి, బొమ్మలు గీయడానికిఈ సాంకేతికత ఉపయోగపడుతుంది.ఈ చిప్ సాయంతోహార్మోన్ స్థాయిని కూడా నియంత్రించొచ్చు. కుంగుబాటును దూరం చేసుకోవచ్చు.అవసరమైన నైపుణ్యాలనుమెదడులోకి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కంటి చూపును, వినికిడి పరిధిని పెంచుకోవచ్చు.అంతేగాదు సుదీర్ఘభవిష్యత్‌లో దీనివల్ల 'మానవాతీత విషయగ్రహణ సామర్థ్యం'(సూపర్ హ్యూమన్ కాగ్నిషన్) సాధించడమే తమ లక్ష్యమని మస్క్ చెబుతున్నారు. కృత్రిమమేధపై పోరాటానికి ఇది అవసరమని స్పష్టంచేస్తున్నారు. అవసరమైతే ఏఐతో 'సురక్షిత సహజీవనం'చేయడానికీ ఇది సాయపడుతుందని కూడా చెబుతున్నారు.





# ఆ అభిమాని కోసం సచిన్ సర్‌ప్రైజ్

దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన ఫ్యాన్కు ఓ సర్ప్రైజ్ ఇచ్చాడు. సచిన్ను చూసి ఆనందంలో మునిగిపోయిన ఆ అభిమానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్గా మారింది. అసలేం జరిగిదంటే.. తన స్నేహితుడితో కలిసి కారులో ప్రయాణిస్తుండగా సచిన్ టెండూల్కర్ ఓ వ్యక్తిని చూశాడు. అతడు ముంబయి ఇండియన్స్ జెర్సీని ధరించి బైక్పై వెళ్తున్నాడు. అంతేగాక ఆ జెర్సీపై 'టెండూల్కర్ 10 ఐ మిస్ యూ' అని రాసి ఉంది. సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10 అని క్రికెట్ లవర్స్కు తెలిసిన విషయమే.అయితే ఆ అభిమానిని కారులోనే సచిన్ ఫాలో అయ్యాడు. రద్దీ తక్కువ ఉన్న ప్రాంతంలో కారుని ఆపి అతడిని పలకరించాడు. విమానశ్రయానికి ఎలా వెళ్లాలని అభిమానిని సచిన్ అడిగాడు. దీంతో సచిన్ను చూసిన ఆ సదరు అభిమాని షాక్ అయ్యాడు. ఆనందంలో మునిగిపోయాడు. అనంతరం సచిన్పై ఉన్న అభిమానాన్ని వివరించాడు. తన చేతి మీద ఉన్న సచిన్ టాటూని చూపించాడు. అంతేగాక సచిన్ ఫొటో కలెక్షన్ల చూపిస్తూ తన ప్రేమను వ్యక్తపరిచాడు. దీంతో అభిమాని ప్రేమకు సచిన్ టెండూల్కర్ ఫిదా అయ్యాడు. ఆటోగ్రాఫ్ ఇచ్చి ఫ్యాన్ను హ్యాపీ చేశాడు. అంతేగాక హెల్మెట్ పెట్టుకుని ఆ అభిమాని బైక్ నడపడంపై సచిన్ సంతోషం వ్యక్తం చేశాడు. తాను కూడా సీటుబెల్టు ధరించే ప్రయాణిస్తానని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను సచిన్ తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశాడు."సచిన్.. టెండూల్కర్ని కలిశాడు. నాపై కురిపించిన ప్రేమను చూసినప్పుడు నా హృాఎదయం ఆనందంతో నిండిపోతుంది.

## శతక్కొట్టిన యశస్వి జైస్వాల్...

# భారీ స్కోర్ దిశగా భారత్!



ఐదు టెస్ట్ సిరీస్లో భాగంగా ఇంగ్లండ్తో జరుగుతున్న తొలి టెస్ట్లో టీమిండియా భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వైజాగ్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ మ్యాచ్లో టీమియండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్(257 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సలతో 179 బ్యాటింగ్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 93 ఓవర్లలో 6 వికెట్లకు 336 పరుగులు చేసింది.

యశస్వి మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. అతని తర్వాత శుభ్మన్ గిల్(34), రజత్ పటీదార్(32) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ప్రస్తుతం క్రీజులో యశస్వి జైస్వాల్తో పాటు రవిచంద్రన్ అశ్విన్(5 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్, రెహాన్ అహ్మద్ రెండేసి వికెట్లు తీయగా.. టామ్ హార్ట్లీ, జేమ్స్ అండర్సన్ చెరో వికెట్ పడగొట్టారు.

ఇతర బ్యాటర్లు రాణించకున్నా.. తొలి రెండు సెషన్లలో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. చివరి సెషన్లో మాత్రం కాస్త తడబడింది.

**నిరాశపర్చిన రోహిత్:**ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అరంగేట్ర స్పిన్నర్ షోయబ్ బషీర్ బౌలింగ్లో కెప్టెన్ రోహిత్ శర్మ(14) క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. తన శైలికి భిన్నంగా ఆడిన రోహిత్.. ఇబ్బందికరంగా బ్యాటింగ్ చేశాడు. 41 బంతులాడి ఒక్క బౌండరీ కూడా బాదకుండా పెవిలియన్ చేరాడు.

**గిల్ మరోసారి..:**ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శుభ్మన్ గిల్తో యశస్వి జైస్వాల్ జట్టును ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ తమ ట్రేడ్ మార్క్ షాట్స్తో స్కోర్ బోర్డు పరుగెత్తించాడు. 49 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జేమ్స్ అండర్సన్ విడదీసాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీతో శుభ్మన్ గిల్ను బోల్తా కొట్టించాడు. క్రీజులోకి శ్రేయస్ అయ్యర్ రాగా.. యశస్వి జైస్వాల్ 89 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో టీమిండియా 31 ఓవర్లలో 103/2 స్కోర్తో లంచ్ బ్రేక్కు వెళ్లింది.

**అయ్యర్ తడబాటు కంటిన్యూ..:** రెండో సెషన్లోనూ ఈ జోడీ నిలకడగా బ్యాటింగ్ చేసింది. అయ్యర్ డిఫెన్స్కు పరిమితమైనా.. యశస్వి జైస్వాల్ తన జోరును కొనసాగించాడు. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. నిలకడగా ఆడుతున్న శ్రేయస్ అయ్యర్(27)ను టామ్ హార్ట్లీ పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

**శతక్కొట్టిన యశస్వీ..:**రజత్ పటీదార్ బ్యాటింగ్కు రాగా.. యశస్వి జైస్వాల్ సూపర్ సిక్స్తో 151 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. దాంతో టీమిండియా 63 ఓవర్లలో 225/3 స్కోర్తో రెండో సెషన్ను ముగించింది. మూడో సెషన్లోనూ జైస్వాల్ తన జోరు కొనసాగించాడు. మరోవైపు రజత్ పటీదార్ సైతం సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లతో ఇంగ్లండ్ స్పిన్నర్లు సమర్ధవంతంగా ఎదుర్కొన్నాడు. క్రీజులో సెట్ అయిన రజత్ పటీదార్ దురదృాఎష్టవశాత్తు రెహాన్ అహ్మద్ బౌలింగ్ బౌల్డ్ అయ్యాడు. దాంతో నాలుగో వికెట్కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్ బౌండరీలతో దూకుడు కనబర్చాడు. మరోవైపు యశస్వి సూపర్ బ్యాటింగ్తో ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. అయితే అక్షర్ పటేల్ను షోయబ్ బషీర్ఔట్ చేయడంతో ఐదో వికెట్కు నమోదైన 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. లోకల్ భాయ్ శ్రీకర్ భరత్ వచ్చి రావడంతోనే భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఓ భారీ సిక్సర్తో పాటు బౌండరీ బాదిన అతను.. అదే జోరులో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన అశ్విన్తో యశస్వి మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించాడు.

## ఆ ఇద్దరి వల్లే సెంచరీ సాధించా: యశస్వి జైస్వాల్



టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలు అందించిన ఆత్మవిశ్వాసంతోనే సెంచరీ సాధించానని టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అన్నాడు. ఐదు టెస్ట్ సిరీస్లో భాగంగా ఇంగ్లండ్తో శుక్రవారం వైజాగ్ వేదికగా ప్రారంభమైన రెండో టెస్ట్లో యశస్వి జైస్వాల్(257 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సలతో 179 బ్యాటింగ్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఇతర బ్యాటర్లంత విఫలమవ్వగా.. యశస్వి ఒక్కడే అసాధారణ ప్రదర్శనతో భారత జట్టును ఆదుకున్నాడు. యశస్వి సూపర్ బ్యాటింగ్తో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 93 ఓవర్లలో 6 వికెట్లకు 336 పరుగులు చేసింది. పిచ్ కండిషన్స్కు తగ్గట్లుగా బ్యాటింగ్ చేసి యశస్వి.. డబుల్ సెంచరీకి 21 పరుగుల దూరంలో ఉన్నాడు.

తొలి రోజు ఆట అనంతరం తన ఇన్నింగ్స్పై స్పందించిన యశస్వి.. రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ అందించిన సహకారంతోనే ఈ సెంచరీ సాధ్యమైందని చెప్పాడు. అధికారిక బ్రాడ్కాస్టర్ జియో సినిమాతో మాట్లాడిన యశస్వి.. కోచ్, కెప్టెన్ ఆదేశాలను తాను పాటించానని తెలిపాడు.'ఈ మ్యాచ్లో సెషన్ బై సెషన్ ఆడాలనుకున్నాను. వారు బాగా బౌలింగ్ చేస్తున్నప్పుడు.. ఆ స్పెల్ను ఎలాగైనా అధిగమించాలనుకున్నాను.

ఆట ఆరంభంలో వికెట్ తడిగా ఉండటంతో పాటు స్పిన్కు అనుకూలించింది. బౌన్స్ కూడా లభించింది. ఈ పరిస్థితుల్లో నేను లూజ్ బాల్స్ను బౌండరీలుగా మార్చాలనుకున్నాను. అలాగే చివరి వరకు బ్యాటింగ్ చేయాలనే లక్ష్యంతో నా ఆటను కొనసాగించాను. నా స్కోర్ను రెట్టింపు చేయడంతో పాటు జట్టు కోసం చివరి వరకు ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

రేవు ఇంకా బాగా ఆడాలని కోరుకుంటున్నా. పిచ్ కాస్త భిన్నంగా ఉండే అవకాశం ఉంది. ఉదయం తడిగా ఉండి తర్వాత నిలకడగా మారే ఛాన్సుంది. బంతి పాత బడితే బౌన్స్ అవుతోంది. రాహుల్ సర్, రోహిత్ భాయ్ నా ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. నేను అందించిన ఆరంభాన్ని పెద్ద ఇన్నింగ్స్గా మలచాలని, చివరి వరకు క్రీజులో ఉండాలని చెప్పారు.'అని యశస్వి జైస్వాల్ చెప్పుకొచ్చాడు.

యశస్వి మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. కానీ యశస్వితో కలిసి స్వల్ప భాగస్వామ్యాలు నెలకొల్పారు. దాంతో టీమిండియా భారీ స్కోర్ చేయగలిగింది. యశస్వి తర్వాత శుభ్మన్ గిల్(34), రజత్ పటీదార్(32) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ప్రస్తుతం క్రీజులో యశస్వి జైస్వాల్తో పాటు రవిచంద్రన్ అశ్విన్(5 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్, రెహాన్ అహ్మద్ రెండేసి వికెట్లు తీయగా.. టామ్ హార్ట్లీ, జేమ్స్ అండర్సన్ చెరో వికెట్ పడగొట్టారు.

## ఆర్‌సీబీ బ్యాటర్ విధ్వంసం.. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం!

వెస్టిండీస్తో మూడు వన్డేల సిరీస్ను ఆస్ట్రేలియా విజయంతో ప్రారంభించింది. శుక్రవారం మెల్బోర్న్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆసీస్ 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్.. 48.4 ఓవర్లలో 231 పరుగులకు కుప్పకూలింది. కీసీ కార్టీ(108 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సలతో 88), రోస్టన్ చేజ్(67 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో యువ పేసర్ జేవియర్ కోలిన్ బార్లెట్ (4/17) నాలుగు వికెట్లతో వెస్టిండీస్ పతనాన్ని శాసించగా.. సీన్ అబాట్, కామెరూన్ గ్రీన్ రెండేసి వికెట్లు తీసారు. ఆడమ్ జంపా ఓ వికెట్ పడగొట్టాడు.

అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 38.3 ఓవర్లలో 2 వికెట్లకు 232 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్(2) విఫలమైనా.. జోష్ ఇంగ్లిస్(43 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్తో 65), కామెరూన్



గ్రీన్(104 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 77 నాటౌట్), స్టీవ్ స్మిత్(79 బంతుల్లో 8 ఫోర్లతో 79 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు.

నాలుగు వికెట్లతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన జేవియర్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఆసీస్తో రెండో టెస్ట్లో సంచలన విజయం సాధించి సిరీస్ను సమం చేసుకున్న విండీస్.. పరిమిత ఓవర్ల సిరీస్లో ఆ జోరును కొనసాగించ లేకపోయింది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్తో మూల్యం చెల్లించుకుంది. మరోవైపు ఆల్రౌండ్ ప్రదర్శనతో ఆసీస్ అద్భుత విజయాన్ని అందుకుంది.ఆసీస్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ ప్రదర్శనపై ఆర్సీబీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బ్యాటింగ్లో 77 పరుగులతో అజేయంగా నిలిచిన అతను బౌలింగ్లో రెండు కీలక వికెట్లు తీసాడు. దాంతో అతని ఆల్రౌండ్ ప్రదర్శనపై ఆర్సీబీ అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ కోసం కామెరూన్ గ్రీన్ను ఆర్సీబీ రూ. 17 కోట్ల భారీ ధరకు ముంబై ఇండియన్స్ నుంచి ట్రేడ్ చేసుకుంది.

## ఇదెక్కడి క్రేజీ క్యాచ్ రా సామీ...

# నమ్మశక్యంకాని రీతిలో..!



క్రికెట్ చరిత్రలో మరో అద్భుతమైన క్యాచ్ నమోదైంది. ఆఫ్ఘనిస్తాన్తో ఇవాళ (ఫిబ్రవరి 2) మొదలైన టెస్ట్ మ్యాచ్లో శ్రీలంక వికెట్కీపర్ సదీర సమరవిక్రమ నమ్మశక్యంకాని రీతిలో క్రేజీ క్యాచ్ అందుకున్నాడు. ఈ క్యాచ్ చూసిన వాళ్లు 'కలయా నిజమా..' అని అంటున్నారు. సమరవిక్రమ ముందుచూపుకు హ్యాట్సాఫ్ అంటున్నారు.

ప్రభాత్ జయసూర్య బౌలింగ్లో ఆఫ్ఘన్ ఆటగాడు రెహ్మత్ షా లెగ్సైడ్ స్వీప్ షాట్ ఆడాడు. సాధారణంగా అయితే ఈ షాట్ వికెట్కీపర్కు చాలా దూరంగా (లెగ్ స్లిప్ అనవచ్చు) వెళ్తూ బౌండరీకి చేరుకుంటుంది. అయితే షా ఈ షాట్ ఆడతాడని ముందుగానే పసిగట్టిన సమరవిక్రమ బంతి పిచ్ కాగానే లెగ్సైడ్ దిశగా వెళ్లి తక్కువ ఎత్తులో గాల్లోకి లేచిన బంతిని ఇట్టే పట్టేసుకున్నాడు. బ్యాటర్, బౌలర్ సహా ఈ తంతు మొత్తం చూస్తున్న వారు నివ్వెరపోయారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్ను షేక్ చేస్తుంది.

కాగా, స్వదేశంలో జరుగుతున్న ఏకైక టెస్ట్లో శ్రీలంక బౌలర్లు రెచ్చిపోయారు. అషిత ఫెర్నాండో (14.4-1-24-3), విశ్వ ఫెర్నాండో (12-1-51-4), ప్రభాత్ జయసూర్య (25-7-67-3) విజృాఎంభించడంతో ఆఫ్ఘనిస్తాన్ తొలి ఇన్నింగ్స్లో 198 పరుగులకే కుప్పకూలింది.

టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంక.. రెండో బంతికే ఆఫ్ఘన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ను (0) పెవిలియన్కు పంపింది. ఆతర్వాత వన్డౌన్ ఆటగాడు రెహ్మత్ షా (91).. మరో ఓపెనర్, అరంగేట్రం ఆటగాడు నూర్ అలీ జద్రాన్తో (31) కలిసి ఇన్నింగ్స్ను నిర్మించాడు.

సమరవిక్రమ కళ్లు చెదిరే క్యాచ్తో ఇన్నింగ్స్ టాప్ స్కోరర్ అయిన రెహ్మత్ షాను పెవిలియన్కు పంపిన అనంతరం ఆఫ్ఘన్లు పెవిలియన్కు క్యూ కట్టారు. కెప్టెన్ హ్మశ్మతుల్లా షాహిది 17, నసీర్ జమాల్ 0, ఇక్రమ్ అలికిల్ 21, కైస్ అహ్మద్ 21, జియా ఉర్ రెహ్మాన్ 4, నిజత్ మసూద్ 12, మొహమ్మద్ సలీం 0 పరుగులకు ఔటయ్యారు. 44 పరుగుల వ్యవధిలో ఆఫ్ఘనిస్తాన్ చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్తో ఏకంగా నలుగురు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు (నూర్ అలీ జద్రాన్, నవీద్ జద్రాన్, జియా ఉర్ రెహ్మాన్ అక్బర్, మొహమ్మద్ సలీం) టెస్ట్ అరంగేట్రం చేయడం విశేషం.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. నిషాన్ మధుష్క (36), దిముత్ కరుణరత్నే (42) క్రీజ్లో ఉన్నారు.

## మెస్సీ జట్టుకు షాకిచ్చిన రొనాల్డో టీమ్




ఇద్దరు ఫుట్బాల్ దిగ్గజాలు ప్రాతినిథ్యం వహిస్తున్న క్లబ్ల మధ్య నిన్న ఫెండ్లీ మ్యాచ్ జరిగింది. రియాద్లో జరిగిన ఈ మ్యాచ్లో అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ, పోర్చుగల్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిథ్యం వహిస్తున్న ఇంటర్ మయామీ (అమెరికా), అల్ నస్ర్ (సౌదీ అరేబియా) జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్లో రొనాల్డో జట్టు అల్ నస్ర్.. మెస్సీ జట్టు ఇంటర్ మయామీపై 6-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది.

గాయం కారణంగా క్రిస్టియానో రొనాల్డో ఈ మ్యాచ్ మొత్తంలో పాల్గొనలేదు. మెస్సీ మాత్రం కాసేపు అభిమానులను అలరించాడు. సమయ పరిమితి నిబంధన కారణంగా మెస్సీ గేమ్ చివర్లో కొద్ది నిమిషాలు మైదానంలో కనిపించాడు. రొనాల్డో, మెస్సీ ఆడకపోయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫుట్బాల్ అభిమానులు ఈ మ్యాచ్ను ఎంతో ఆసక్తిగా తిలకించాడు.

రొనాల్డో స్టాండ్స్లో కూర్చొని మ్యాచ్ను వీక్షించాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రొనాల్డో, మెస్సీ ముఖాల్లోని హావభావాలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తమ ఆరాధ్య ఆటగాళ్లు మ్యాచ్ ఆడకపోయినా ఈ మ్యాచ్ను కొన్ని కోట్ల మంది తిలకించారు. ఈ మ్యాచ్లో అల్ నస్ర్ ఆటగాడు, బ్రెజిల్కు చెందిన టలిస్క హ్యాట్రిక్ గోల్స్ సాధించగా.. టెల్లెస్, ఆక్టేవియో, లాపోర్టే తలో గోల్ కొట్టారు.

## అత్తగారి మరణంతో కామెంటరీ


# మధ్యలోనే వెళ్లిపోయిన గవాస్కర్



భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఇవాళ ఆయన అత్త గారు పుష్పా మెహ్రోత్రా కన్నుమూశారు. ఈ వార్త తెలిసే సమయానికి గవాస్కర్ టీమిండియా-ఇంగ్లండ్ టెస్టుకు కామెంటరీ చెబుతున్నారు. విశాఖలోని ఏసీఏ స్టేడియం కామెంటరీ బాక్సులో ఉన్న గవాస్కర్ అత్త గారి మరణ వార్త తెలిసిన వెంటనే, కామెంటరీ మధ్యలోనే వెళ్లిపోయారు. తన అర్ధాంగి మార్షనీల్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి కాన్పూర్ పయనమయ్యారు.

# ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా రిలీజ్ డేట్ ను ఇవాళ మూవీ టీమ్ అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 5వ తేదీన ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నట్లు అఫీషియల్ గా వెల్లడించారు. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. మృూఎణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో విజయ్ దేవరకొండ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ మ్యాన్ లా కనిపిస్తున్నారు. లుంగీ కట్టుకుని గన్నీ బ్యాగ్, ఆధార్ కార్డ్ తో విజయ్ నడిచి వస్తున్న పోస్టర్ చూడగానే ఆకట్టుకుంటోంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఫ్యామిలీ స్టార్ సినిమా థియేటర్స్ లో ఎంజాయ్ చేసేందుకు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



# పూనమ్‌పాండే కన్నుమూత

- బాలీవుడ్ బ్యూటీ కన్నుమూత
- క్యాన్సర్‌తో పూనమ్ పాండే మృతి
- పూనమ్ మృతిపై ప్రముఖుల సంతాపం



బాలీవుడ్ హాట్ బాంబ్ పూనమ్ పాండే (32) మరణించినట్టుగా ఆమె మేనేజర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. పూనమ్ పాండే ఇన్ స్టా ఖాతాలోనే ఈ విషయాన్ని ప్రకటించారు. ఆమె క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) బారిన పడటంతోనే కన్నుమూసినట్టుగా అందులో తెలిపారు. ఇక ఇప్పుడు పూనమ్ పాండే మరణించిన వార్తలపై పలు రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. అసలు ఇది నిజమేనా? లేక ఏదైనా పబ్లిసిటీ స్టంటా? అని కొందరు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పూనమ్ పాండే ఎప్పుడూ కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్గా నిలుస్తుంటుంది. ఆమె చేసే ఫోటో షూట్లు, షేర్ చేసే వీడియోలు ఎంత అశ్లీలంగా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఎక్కువగా అడల్ట్ కంటెంట్ను చేసేందుకే పూనమ్ పాండే మొగ్గు చూపించినట్టుగా కనిపిస్తుంటుంది. ఆమె ఎప్పుడూ 18 ప్లస్ కంటెంట్ను మాత్రమే ప్రమోట్ చేస్తుండేది. అలా ఆమె ఎన్నో కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచింది. ఇక ఆమె సపరేట్ ఓ యాప్ ద్వారా కూడా తన అందాలను విచ్చలవిడిగా ప్రదర్శిస్తుండేది.
సినిమాల సంగతి అటుంచితే.. నెట్టింట్లో చేసే హంగామానే ఓ రేంజ్లో చర్చలకు దారి తీస్తుండేది. నెట్టింట్లో కుర్రకారుకు తన అందాలతో గాలమేస్తుంటుంది. అలాంటి పూనమ్ పాండే ఇప్పుడు క్యాన్సర్ బారిన పడి మరణించినట్టుగా వార్తలు వస్తున్నాయి.
పూనమ్ పాండే గురువారం రాత్రి మరణించారని ఆమె వ్యక్తిగత సిబ్బంది వెల్లడించారు. 2011 లో టెలివిజన్ సిరీస్ తో పూనమ్ పాండే తన కెరియర్ ను ప్రారంభించారు. ఈ క్రమంలోనే పూనమ్ తెలుగులోనూ మాలిని అండ్ కో అనే సినిమాలో నటించారు.
మోడల్ గా రాణించిన పూనమ్ 2013 లో నషాతోబాలీవుడ్ చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఈ క్రమంలోనే పలు బాలీవుడ్ చిత్రాల్లో ఆమె నటించారు. పూనమ్ పాండే చివరిగా కంగనా రనౌత్ రియాలిటీ షో లాక్ అప్‌లో కనిపించారు. గత కొన్ని సంవత్సరాలుగా పూనమ్ పాండే గర్భాశయ క్యాన్సర్‌తో బాధ పడుతున్నారని చికిత్సకు కోలుకోలేక ఆమె మృూఎతి చెందారని తెలుస్తోంది. పూనమ్ పాండే మరణవార్త తెలిసి ఆమె అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. పూనమ్ పాండే రియల్ అనే ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ నుంచి ఈ వార్తను పోస్ట్ చేయడంతో ఈ వార్త





వెలుగులోకి వచ్చింది.

### మాట నిలబెట్టుకోవడం ...

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కొన్ని వారాల తరువాత వాంఖడే స్టేడియంలో దుస్తుల్లేకుండా తిరిగిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ తరువాత ఏడాది కూడా ఇలాంటి పిచ్చి పనే చేసి మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈమె తనకంటూ సొంతంగా ఓ యాప్ కూడా తయారు చేయించుకుంది. కానీ గూగుల్ దాన్ని బ్యాన్ చేసింది. ఆమె ప్రేమ వ్యవహారం కూడా వివాదాలతోనే నడిచింది. ప్రియుడు సామ్బాంబే సన్నిహితంగా మెదిలిన క్షణాలను ఇన్స్టాగ్రామ్లో షేర్ చేయడంతో పూనమ్ పై ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో సదరు వీడియోను ఆమె డిలీట్ చేయక తప్పలేదు.

### వైవాహిక జీవితం...



2020 సెప్టెంబర్1న సామ్ బాంబేను పెళ్లాడింది పూనమ్. అప్పుడు కరోనా టెన్షన్ వల్ల ఈ వివాహాన్ని సింపుల్గా జరిపించారు. కానీ పెళ్లయిన పది రోజులకే పూనమ్.. భర్తపై గృహహింస కేసు పెట్టింది. అత్యాచార వేధింపులు, బెదిరింపుల కింద అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే భార్యాభర్తలిద్దరూ కలిసి పోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇలా ఎన్నోసార్లు గొడవలు, కలిసిపోవడాలు తర్వాత చివరకు విడాకులు తీసుకు న్నారు. అదే ఏడాదిలో పోలీసులు పూనమ్ను అరెస్ట్ చేశారు. గోవాలోని ప్రభుత్వ స్థలంలో అశ్లీల వీడియో చిత్రీకరిం చినందుకు గానూ జైల్లో పెట్టారు.

### సినిమాలు...

రియల్ లైఫ్లో బోల్డా ఉండే పూనమ్ సినిమాలు కూడా ఆ జానర్లోనే చేసేది. పోస్టర్లలో అసభ్యత శృతి మించడంతో పెద్ద రచ్చే జరిగింది. హిందీలోనే కాకుండా భోజ్పురి, కన్నడ భాషల్లనూ సినిమాలు చేసింది.

# 92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ హను-మాన్



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, యంగ్ హీరో తేజ సజ్జా లేటెస్ట్ సెన్సేషన్ 'హను-మాన్ '92 సంవత్సరాల టాలీవుడ్ చరిత్రలో ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్గా నిలిచింది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుండి వచ్చిన మొదటి సినిమా అయిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల గ్రాస్ మార్క్ దిశగా దూసుకుపోతోంది. ఓవర్సీస్లో 5 మిలియన్ల మార్కును అధిగమించింది. ఈ చిత్రం పాన్ ఇండియాగా విడుదలైంది, హిందీతో సహా అన్ని భాషలలో అద్భుతమైన వసూళ్లను సాధించింది. హను- మాన్ నిజానికి నార్త్ రీజియన్లో స్ట్రెయిట్ హిందీ సినిమాలా అలరించింది. రిజనబుల్ టిక్కెట్ ధరలు ఉన్నప్పటికీ, హను-మాన్ అనేక బాక్సాఫీస్ రికార్డు లను బద్దలు కొట్టింది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన హను-మాన్ మూడు వారాల రన్ను విజయవంతంగా పూర్తి చేసుకొని ఇప్పుడు నాలుగో వారంలోకి ఎంటరైయింది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం మరికొన్ని వారాల పాటు హను-మాన్ అద్భుతమైన రన్ కొనసాగుతుంది.

# మిస్ పర్‌ఫెక్ట్ వెబ్ సిరీస్ లో నటించడం రిఫ్రెషింగ్ ఫీల్

లావణ్య త్రిపాఠీ హీరోయిన్‌గా నటించిన ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్. ఈ వెబ్ సిరీస్‌లో బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ హీరోగా నటించారు. మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఇవాళ్టి నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ సిరీస్ హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ లావణ్య త్రిపాఠీ. మిస్ పర్ఫెక్ట్‌లో మంచి యాక్టర్స్ ఉన్నారు. అయితే నేను ఈ సిరీస్ మాట్లాడాలంటే ముందు స్క్రిప్ట్ గురించే చెప్పాలి. రొమాంటిక్, కామెడీ ఎలిమెంట్స్ బ్లెండ్ చేసిన గుడ్ స్క్రిప్ట్ ఇది. ఇలాంటి స్క్రిప్ట్ నాకు రావడం హ్యాపీగా ఉంది. ఇందులో రెగ్యులర్ గా చూసే కామెడీ ఉండదు. డిఫరెంట్ క్యారెక్టర్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్‌లో నేను మిస్ లావణ్య, లక్ష్మి అనే క్యారెక్టర్స్‌లో నటించాను. ఆమె ఒక పర్ఫెక్షనిస్ట్. అలా ప్రతి పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలనుకోవడం కొన్ని ఇబ్బందులు తీసుకొస్తుంది. ఈ క్యారెక్టర్స్‌లో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. ఒక నటిగా నేను భిన్నమైన రోల్స్ చేయాలని కోరుకుంటాను. ఆ క్రమంలో నాకు మిస్ పర్ఫెక్ట్ లో చేసే ఛాన్స్ దక్కింది. నేను నటించిన మిస్ లావణ్య, లక్ష్మి క్యారెక్టర్స్ నా పర్సనల్ లైఫ్‌కు దగ్గరగా ఉంటాయి. నేను రియల్ లైఫ్ లో కొద్దిగా ఈ క్యారెక్టర్స్ తో రిలేట్ చేసుకోగలను. ఇంట్లో ఉన్నప్పుడు లక్ష్మిలా ఉంటాను. సెట్ లో లావణ్య క్యారెక్టర్ లా పర్ఫెక్షన్ కోరుకుంటాను. నేను అడిగి మరీ సెకండ్ టేక్స్ చేస్తుంటాను. సినిమాలకు వెబ్ సిరీస్ కు పెద్ద తేడా ఏం కనిపించలేదు. మిస్ పర్ఫెక్ట్ షూటింగ్ ఒక సినిమాకు జరిగినట్లే అనిపించింది. అయితే ఇక్కడ 30 డేస్ షూట్‌తో కంప్లీట్ చేశాను. సిని మాకు అయితే ఏడాది పాటు వర్క్ చేయాల్సివస్తుంది. వరుణ్ తేజ్ తో పెళ్లి తర్వాత కెరీర్ పరంగా ఏమీ మారలేదు. మెగా కుటుంబంలోకి వచ్చాక నువ్వు ఇలా చేయాలి, అలా చేయాలి అని నాకు ఎవరూ చెప్ప డం లేదు. కెరీర్ పరంగా నాకు కావాల్సినంత స్వేచ్ఛ ఉంది. వరుణ్ లాంటి అర్థం చేసుకునే లైఫ్ పార్ట్‌నర్ ఉన్నాడు. మిగతా వాళ్లు నన్ను చూసే విధానంలో తేడా ఉందేమో. మా వరకు గతంలోలాగే ఉన్నాం. ఒక పెద్ద ఫ్యామిలీలోకి అడుగుపెట్టడం గుడ్ ఫీలింగ్ ఇచ్చింది. మిస్ పర్ఫెక్ట్ సిరీస్ ను వరుణ్ చూసి మంచి క్వాలిటీతో బాగుందని చెప్పాడు. తనకు సిరీస్ మొత్తం నచ్చింది. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ కూడా చేశాడు. వరుణ్, నేను ఎవరి ప్రొఫెషనల్ వర్క్ వాళ్లం ముందుకు వెళ్తాం. నేను చేసే ప్రాజెక్ట్సులో తను ఇన్వాల్వ్ కాడు. నేను ఎప్పుడైనా సెలెక్ట్ చేసుకున్న స్క్రిప్ట్ గురించి చెబితే వింటాడు. ఈ సిరీస్ స్క్రిప్ట్ వరుణ్ కు తెలుసు. చదివి బాగుందని చెప్పాడు. కొత్త డైరెక్టర్స్ తో వర్క్ చేయడం ఎప్పుడూ రిఫ్రెషింగ్‌గా ఉం టుంది. విశ్వక్ ఖండేరావ్ రైటింగ్ యూనిక్‌గా ఉం టుంది. అతనితో వర్క్ చేయడం హ్యాపీగా ఫీల య్యా. సెట్‌లో ఎవరి ఓపీనియన్ అయినా తీసుకు నేవారు. నేను చెప్పే సజెషన్స్ వినేవారు. పర్ఫెక్షనిస్ట్ గా ఉండటం ఎలా ప్రాబ్లమ్ అయ్యింది అనేది మీరు ఈ సిరీస్ లో చూస్తారు.



# 69 వ ఫిల్మ్ ఫేర్ అవార్డుల్లో సత్తా
# ఛీర్స్ టు త్రీ ఆఫ్ అస్

ఉత్తమ నటిగా (క్రిటిక్స్) షెఫాలీ షా మరియు ఉత్తమ సినిమాటోగ్రాఫర్గా అవినాష్ అరుణ్ ధావేర్లకు ఫిల్మ్ ఫేర్ పురస్కారాలు. జైదీప్ అహ్లావత్, స్వానంద్ కిర్కిరే, కాదంబరి కదమ్ మరియు పాయల్ జాదవ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఛీర్స్ టు త్రీ ఆఫ్ అస్ అవినాష్ అరుణ్-హెల్మ్డ డ్రామా ఫిల్మ్ మొదటి సారిగా నవంబర్ 24, 2022న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ప్రదర్శించబడింది, దాదాపు ఒక సంవత్సరం తర్వాత నవంబర్ 3, 2023న భారతీయ థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రం థియేటర్లలో ఆకట్టుకుంది మరియు పండుగ సర్క్యూట్లో మంచి వసూళ్లను సాధించింది. ఈ చిత్రం ఇటీవలేలో విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. కాగా ఈ చిత్రం తాజాగా జరిగిన 69వ ఫిల్మ్ఫేర్ అవార్డ్స్లో, త్రీ ఆఫ్ అస్లో తన అద్భుత నటనకు షెఫాలీ షా ఉత్తమ నటి (క్రిటిక్స్) ట్రోఫీని గెలుచుకోవడంతో పాటు పలు విభాగాల్లో అనేక అవార్డులకు ఎంపికైంది. అలాగే అమేజింగ్ లెన్స్ మ్యాన్ అవినాష్ అరుణ్ ధావారే త్రీ ఆఫ్ అస్లో అద్భుతంగా పనిచేసినందుకు ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డును గెలుచుకున్నారు. ఈ చిత్రం అల్లు ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో మ్యాచ్బాక్స్ షాట్స్ అండ్ అల్లు ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాణం జరుపుకుంది. ఈ రోజు ఇంత గొప్ప ఘనత సాధించడంలో ఈ నిర్మాణ సంస్థలు తమ వంతు కీలక పాత్రను వహించాయి. అవినాష్ అరుణ్, ఓంకార్ అచ్యుత్ బర్వే, అర్పితా ఛటర్జీ కథను అందించారు. వరుణ్ గ్రోవర్, షోయబ్ జుల్ఫీ నజీర్ డైలాగ్స్ రాశారు. నెట్ఫ్లిక్స్లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. డెమెన్షియాతో బాధపడుతున్న శైలజా దేశాయ్ కథ ఇది. ఈ క్రమంలో తన స్వగ్రామానికి వెళ్లిన ఈ ప్రయాణంలోనే ఆమె చిన్ననాటి ప్రేమ కూడా తారసపడుతుంది. సినిమా అంతా క్షమాపణ, విముక్తి వంటి పలు మనసుకు హత్తుకునే సన్నివేశాలతో కొనసాగుతుంది.



# రేవ్ పార్టీ సెన్సార్ కు రెడీ..

సినిమా అంటే ప్యాషన్తో పరిశ్రమలోకి వచ్చాడు హీరో క్రిష్ సిద్దిపల్లి. అవకాశాల కోసం ప్రయత్నాలు చేస్తూనే అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేశారు. క్షణం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేసి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నుంచి హీరోగా ఆయన జర్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. గూడాచారీ, టైగర్



నాగేశ్వరరావు చిత్రాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా పనిచేశారు. 2021లో నేను లేని నా ప్రేమ కథ చిత్రంతో వెండితెరకు హీరోగా పరిచయం అయ్యారు. ఒక్కో సినిమా చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఆడియన్స్ను సంపాదించుకుంటున్నాడు ఈ యంగ్ హీరో. ప్రస్తుతం క్రిష్ సిద్దిపల్లి హీరోగా తెరకెక్కుతున్న రేవ్ పార్టీ సెన్సార్ కు రెడీ అయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫిబ్రవరి 3 హీరో క్రిష్ సిద్దిపల్లి పుట్టిన రోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు నచ్చేలా వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న తాజా చిత్రం రేవ్ పార్టీ. ఇనవర్స్ సినిమా ఫ్యాక్టరీ మరియు సూరం మూవీస్ బ్యానర్ పై రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న రేవ్ పార్టీ సెన్సార్ కు రెడీ అయింది.

# తిరగబడరసామీ నుంచి సెలబ్రేషన్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్టైన్మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు



అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి సెలబ్రేషన్ సాంగ్ ని విడుదల చేశారు. కంపోజర్ జేబీ ఈ పాటని పర్ఫెక్ట్ సెలబ్రేషన్ నెంబర్ గా కంపోజ్ చేశారు. లిప్సికా భాష్యం, అదితి బావరాజు, చైతు సత్సంగి వీనుల విందుగా ఆలపించారు. సుద్దాల అశోక్ తేజ లిరిక్స్ మరింత ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటలో విజువల్స్ కన్నుల పండగలా వున్నాయి.
యువతని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. హిందీ బిగ్ బాస్ తో యావత్ భారతాన్ని అలరించిన మనరా చోప్రా ఈ చిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబోతుంది. ఈ చిత్రంలో మకరంద్ దేశ్పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృూఎధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమెరామెన్ గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.